మన నేషనలిస్ట్ వాయిస్

RNI : TGTEL/25/A4284

తెలుగు దిన పత్రిక

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 210 | 05 బుధవారం, ఆగస్టు 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

ఇ 20 పెట్రోల్ వినియోగంపై ముందుకే

రాజ్యసభలో కేంద్రమంత్రి స్పష్టీకరణ

02

తమిళనాట రాజకీయ రచ్చ

త్రిషపై పరోక్ష విమర్శలు

ఉదయనిధి అరెస్ట్..కోర్టు ఆదేశాలతో విడుదల

చెన్నై,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

తమిళనాడులో సీఎం విజయ్, సినీ నటి త్రిషపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసులో అరెస్టయిన ఉదయనిధి స్టాలిన్‌ను పోలీసులు విడుదల చేశారు. పోలీసులు ఉదయనిధి స్టాలిన్‌ను సెంగిపట్టి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి సుమారు గంటన్నరపాటు విచారించిన అనంతరం విడుదల చేశారు.కావేరి జలాల అంశంపై జరిగిన సభలో ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు నటి త్రిషను ఉద్దేశించినవిగా విమర్శలు రావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం ఆయనను చెన్నైలోని నివాసం నుంచి అదుపులోకి తీసుకున్నారు.

మిగతా 2లో

సిఎం విజయ్ ఓ అసమర్థ నాయకుడు

కావేరీ జలాలపై దృష్టి మరల్చేందుకే ఉదయనిధి అరెస్ట్

ఎక్స్ వేదికగా మండిపడ్డ మాజీ సిఎం స్టాలిన్

చెన్నై,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

నటి త్రిషను ఉద్దేశిస్తూ డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు తమిళనాట రాజకీయ దుమారం రేపాయి. ఇందుకు సంబంధించిన కేసులో ఆయన అరెస్టయి.. బెయిల్‌పై విడుదలయ్యారు. ఈ పరిణామాలపై ఉదయనిధి తండ్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ స్పందిస్తూ.. సీఎం విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. అహంకారం వినాశనానికి దారితీస్తుందని, అది నిరంతరం కొనసాగితే.. మరింత వేగంగా పతనమవుతారని దుయ్యబట్టారు. విజయ్.. ఓ అసమర్థ నాయకుడని మండిపడ్డారు. ఈ మేరకు మాజీ సీఎం తన ఎక్స్ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు.'కావేరీ నదీ జలాలు, మేకెదాటు ప్రాజెక్ట్ వ్యవహారంలో తమిళనాడు హక్కులను అణచివేసేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. దాన్ని ఖండించేందుకు తంజావూరులో డీఎంకే ఆందోళన కార్యక్రమం చేపట్టింది. అందులో ఉదయనిధి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ విమర్శలకు బదులుచెప్పే ధైర్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని లేదు. అందుకే వాటిపై దృష్టి మరల్చేందుకు ఉదయనిధిని అరెస్ట్ చేసింది. మన సీఎం విజయ్ కావేరీ నీటిని తీసుకురాలేరు. ఆయనో డమ్మీ సీఎం. ఇక, ఆయన మంత్రులు ఒక సినిమా (జననాయగన్‌ను ఉద్దేశిస్తూ)ను పట్టుకుని వేలాడుతున్నారు. రాష్ట్రంలో ఓ జోకర్ క్యాబినెట్ అధికారంలో ఉందని స్టాలిన్ విమర్శించారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

సిఎం రేవంత్ వ్యాఖ్యలపై ఎంపి అర్వింద్ ఆగ్రహం

న్యూఢిల్లీ,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

ఇంజనీరింగ్ విద్యార్థులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ ఖండించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా సీఎం వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్య పట్ల చిత్తశుద్ధి లేని వ్యక్తి విద్యాశాఖ మంత్రిగా ఉండటం సరైనది కాదని అరవింద్ అన్నారు. విద్యాశాఖ బాధ్యతలను మంత్రి శ్రీధర్ బాబుకు అప్పగిస్తే బాగుంటుందని సూచించారు. రాష్ట్రంలోని విద్యా వ్యవస్థను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ సవాల్ విసిరారు.

మత్స్యకారులకు ఇన్సూరెన్స్ సౌకర్యం

సమీక్షలో మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

మత్స్యకారులకు ఇన్సూరెన్స్, మోపెడ్‌లు, రిటైల్ షాపుల ఏర్పాటుకు కార్యాచరణ రూపొందించాలని మంత్రి వాకిటి శ్రీహరి నిర్ణయించారు. ప్రతి మూడు నెలలకు మత్స్యకార సంఘాల అధ్యక్షులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం, ఉచిత చేప పిల్లల పంపిణీ పథకం కొనసాగింపుపై సమావేశంలో చర్చించారు. పెండింగ్ బకాయిల విడుదలకు ప్రత్యేకంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మత్స్యకారుల సంక్షేమంపై మంత్రి వాకిటి శ్రీహరి కీలక సమావేశం నిర్వహించారు. మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు, ప్రమోటర్లతో చర్చలు జరిపారు. 26 వేల చెరువులు, 100 రిజర్వాయర్లలో చేపల పెంపకంపై ప్రత్యేకంగా దృష్టిసారించనున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశం

హైదరాబాద్,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

తెలంగాణలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెప్టెంబర్ 1 నుంచి టీ-ఫైబర్ ద్వారానే ఇంటర్నెట్ సేవలు అందించాలని అధికారులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో టీ-ఫైబర్ సేవల విస్తరణపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్దిష్ట గడువులోగా రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి టీఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని స్పష్టం చేశారు.

సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకం

- విసిల సమావేశంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:



సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకమని రాష్ట్ర గవర్నర్, తెలంగాణ యూనివర్సిటీల చాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజభవన్‌లో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వీసీలతో గవర్నర్ ' అకాడమిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సమావేశం, నషా ముక్తే యువ వికసిత్ భారత్, మై భారత్ పోర్టల్, రెడ్ సోసైటీ తదితర అంశాల్లో విద్యార్థుల భాగస్వామ్యం, పేర్ల నమోదుపై నిర్వహించిన సమావేశంలో ఉన్నత విద్యను సమీక్ష చేసి మాట్లాడారు. యూనివర్సిటీలు కేవలం తరగతి గదులకే పరిమితం కాకుండా గ్రామీణ, వెనుకబడిన వర్గాలకు తమ సేవలను విస్తరించాలని సూచించారు.

మిగతా 2లో

మునుగోడు నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు వేగవంతం

- వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

హైదరాబాద్/చండూరు ఆగస్టు 4: నేషనలిస్ట్ వాయిస్:

మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం సచివాలయంలో సమావేశమయ్యారు.

మిగతా 2లో

కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది

హైదరాబాద్,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం ద్వారా గోదావరి జలాలు ఎదురెక్కడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తూ కాళేశ్వరం ప్రాజెక్టు తన ప్రాముఖ్యతను మరోసారి నిరూపిస్తోందని అన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరాంసాగర్ వరద కాలువను పునరుజ్జీవింపజేస్తూ..

మిగతా 2లో

అభ్యంతరకర పోస్టులు పెడితే ఫిర్యాదు చేయడం తప్పా

- డిసిపి ఆనంద్‌బాబును ఎందుకు బదిలీ చేశారు
- రాహుల్‌పై విమర్శలు చేస్తే ఇలాగే వదిలేస్తారా
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌పై కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

ప్రధానమంత్రి నరేంద్రమోదీపై అభ్యంతరకర పోస్టులు పెట్టిన వారిపై ఫిర్యాదు చేయడం రాజ్యాంగ హక్కు అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మెటాపై కేసు నమోదు చేసిన డీసీపీ ఆనంద్ బాబుని తెలంగాణ ప్రభుత్వం బదిలీ చేసిందని పేర్కొన్నారు. మంగళ వారం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాజ్యాంగం ప్రకారం పని చేసిన ఆ అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి శిక్షించారని తెలిపారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి ఆ డీసీపీని ట్రాన్స్‌ఫర్ చేశారని ఆరోపించారు. చట్టప్రకారం నడిచే అధికారులపై సీఎం వేటు వేస్తున్నారని ధ్వజమెత్తారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఫోన్‌ట్యాపింగ్ చేసి అధికార దుర్వినియోగం చేసిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

సిఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత ముఖ్యం

- బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవస్థపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. సీఎంఆర్ వ్యవస్థలో పారదర్శకత, సాంకేతిక సంస్కరణలపై చర్చించారు. గత 10-12 ఏళ్లుగా సీఎంఆర్‌లో జరిగిన వ్యవహారాలపై లోతుగా పరిశీలన చేపట్టారు. ప్రభుత్వానికి సీఎంఆర్ బకాయిలు చెల్లించని డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించినట్లు సమా చారం. బకాయిల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించారు.ఇప్పటివరకు నిర్వహి ంచిన విజిలెన్స్ దాడులు, నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతిపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. జిల్లాల వారీగా రైస్ మిల్లర్ల పనితీరు, సీఎంఆర్ బకాయిల పరిస్థితి, డిఫాల్ట్‌ల వివరాలపై అధికారులు నివేదికలు సమర్పించారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు కొత్త వ్యూహాలను రూపొందిం చాలని నిర్ణయించారు.

ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

బిజెపి సహా అన్ని పార్టీలకు ఇక ముప్పే

పాట్నా,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

బీహార్‌లో బిజెపి తీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారనడానికి బాంకీపూర్ ఉప ఎన్నిక ఫలితమే నిదర్శనమని చెప్పాలి. బిజెపి కంచుకోటను వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ బద్దలు కొట్టారు. నిజానికి అక్కడ ప్రజలు బిజెపి పట్ల అదే విధేయతను ప్రకటించడం లేదని తేలింది. బాంకీపూర్‌ను నిలబెట్టుకోవడం కోసం బీజేపీ అన్ని అడ్డదారులూ తొక్కిందని, పోలీసు ఉన్నతాధికారులు దానికి ఏజెంట్లుగా పనిచేశారని, తన పార్టీ కార్యకర్తలను జైళ్ళలో కుక్కారని ప్రశాంత్ కిశోర్ పెద్ద పెద్ద ఆరోపణలు చేశారు. అయినా బిజెపి గెలవలేక పోయిందని విమర్శించారు. ఐదేళ్ళక్రితం ఎన్నికల వ్యూహకర్త పాత్రకు స్వస్తిచెప్పి, రెండేళ్ళపాటు బిహార్ అంతా కాలినడకన కలయదిరిగి, ఒక ఆదర్శవంతమైన మేనిఫెస్టోతో ఆయన రాజకీయ రంగప్రవేశం చేశాడు.

గొందిగూడెం గ్రామపంచాయతీ సమావేశం మరియు అవగాహన కార్యక్రమం

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 04, పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం: గొందిగూడెం గ్రామపంచాయతీలో గౌరవ సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ఆదేశానుసారం గ్రామ పరిధిలోని కిరాణా షాపులు, చికెన్ షాపులు మరియు ఇతర అన్ని రకాల వ్యాపార సంస్థల యజమానులతో సమావేశం నిర్వహించబడింది.ఈ సమావేశంలో గ్రామపంచాయతీ నియమాల ప్రకారం వ్యాపార లైసెన్స్ తీసుకోవడం యొక్క ప్రాముఖ్యత, ప్రతి వ్యాపారవేత్త తీసుకోవలసిన బాధ్యతలు, పరిశుభ్రత ప్రమాణాలు మరియు షాపులను సక్రమంగా నిర్వహించాల్సిన విధానాలపై అవగాహన కల్పించబడింది. అలాగే షాపుల నిర్వహణకు సంబంధించి నిర్ణయించిన సమయాలను తప్పనిసరిగా పాటించాలని సూచించబడింది. వ్యాపారవేత్తలందరూ సర్పంచ్ సూచనలను హర్షించి, గ్రామాభివృద్ధి మరియు పరిశుభ్రత కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.అదేవిధంగా గ్రామంలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం, వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కల్పించే పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించడం జరిగింది. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి గ్రామపంచాయతీకి సహకరించాలని సర్పంచ్ గారు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా పాత్రికేయుడు మధు కిరణ్ పుట్టినరోజు వేడుకలు

. శంషాబాద్. ఆగస్ట్ 4. నేషనలిస్ట్ వాయిస్

.

శంషాబాద్ మన తెలంగాణ దినపత్రిక ప్రతినిధి మన్నే మధు కిరణ్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మధు కిరణ్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు జి ఆర్ ఆర్, మొహమ్మద్ నజరుద్దీన్, సుబోద్ స్వరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూర్పు సంజీవరెడ్డి, జీపి పాల్సాన్, బోమ్మ సుధాకర్ గౌడ్ ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో... గుంట్టి ప్రవీణ్ కుమార్,నేదునూరి చిరంజీవి గౌడ్, దయానంద్ ముదిరాజ్, బబ్లు, మొహమ్మద్ జానిథ్యూజ్, తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

తమిళనాట రాజకీయ రచ్చ

ఈ చర్యను సవాల్ చేస్తూ డీఎంకే మద్రాస్ హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం ఉదయనిధిని విడుదల చేయాలని, తదుపరి విచారణ వరకు బలవంతపు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. కావేరీ జలాల అంశం ప్రస్తుతం తమిళనాడులో హాట్‌టాపిక్‌గా మారింది. ఈ క్రమంలో తంజావూరులో జరిగిన నిరసన ప్రదర్శనలో నటి త్రిషను ఉద్దేశించి డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ఉదయనిధిని అరెస్ట్ చేశారు. విచారణ నిమిత్తం ఆయనను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సమగ్ర అభివృద్ధికి విద్యనే కీలకం

మొదటిపేజీ తరువాయి

దేశంలో ఉన్న మానవ వనరుల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో అందుకోవాలంటే యువతకు విజ్ఞానంతో పాటు జీవన నైపుణ్యాలు, నైతిక విలువలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనిలో భాగంగా ఎంజీయూ వీసీతోపాటు పలువురు వీసీలు మొదటి తరం విద్యార్థులలో ఆరోగ్య అవగాహన, హెచ్ఐబీ నివారణ, రక్తదానం, జీవన నైపుణ్యాల పెంపొందించడంలో రెడ్ రిబ్బన్ క్లబ్ లు కీలక పాత్ర పోషిస్తున్నాయ ప్రస్తావించారు. దీనిలో భాగంగా సమాజ శ్రేయస్సు కోసం ప్రత్యేక ఏఎస్ఆర్ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రభుత్వం, పౌర సమాజంతో సంబంధాలను మరింత బలోపేతం చేస్తూ రాజ్ భవన్ తో సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో వీసీలు నిర్ణయించారు.

మొదటిపేజీ తరువాయి

ఇంజనీరింగ్ విద్యార్థుల ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తారా

ఎవరి సహకారం లేకుండా రేవంత్ రెడ్డి నామినేషన్ పత్రాలు నింపగలరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు కూడా లేవని అరవింద్ ఆరోపించారు. కొన్ని పాఠశాలల్లో బ్లాక్ బోర్డులు, చాక్ పీసులు, విద్యార్థులకు సరైన మరుగుదొడ్లు లేని పరిస్థితి ఉందన్నారు. విద్యాశాఖ మంత్రిగా సీఎం ఒక్క ప్రభుత్వ పాఠశాలను అయినా సందర్శించారా అని ప్రశ్నించారు. ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయకుండా కొత్త పాఠశాలల నిర్మాణం పేరుతో ప్రభుత్వం కమిషన్ల కోసం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీ అరవింద్ డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ ద్వారా ఇంటర్నెట్

సెప్టెంబర్ 1 తర్వాత ఏ ప్రభుత్వ శాఖ కూడా ప్రైవేట్ ఇంటర్నెట్ సేవలను వినియోగిస్తూ బిల్లులు చెల్లించవద్దని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ నిధుల ఆదాతో పాటు ఏకీకృత డిజిటల్ నెట్‌వర్క్ ఏర్పాటు లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ విభాగాలు వినియోగిస్తున్న టీ-స్పాన్ నెట్‌వర్క్‌ను వచ్చే నెల రోజుల్లో పూర్తిగా టీబైర్‌కు బదిలీ చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. ఈ ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మొదటిపేజీ తరువాయి

ప్రశాంత్ కిశోర్ విజయంతో మారనున్న సమీకరణాలు

తాను ఎన్నికల్లో నిలబడకుండా, ఓ ఐదు అసెంబ్లీ స్థానాలు మినహా అన్నింటిలోనూ తన పార్టీ అభ్యర్థులను నిలబెట్టాడు. ఓ మూడున్నరశాతం ఓటువాటా దక్కింది కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా గెలవలేదు. ఆ ఘోర పరాజయం నుంచి ఏడాది తిరిగేసరికి ఇప్పుడు దక్కిన విజయం ఆయనకు పెద్ద ఉపశమనం. తాను ఇప్పుడు ఓడినా పోయేదేమీ లేదని, ఒకవేళ నెగ్గితే, ఏకంగా బీజేపీ అధ్యక్షుడి కుటుంబాన్ని ఢీకొని, కంచుకోటను స్వాధీనం చేసుకున్న ఘనత దక్కుతుందని పీకే అనుకొనివుంటారు.

మొదటిపేజీ తరువాయి

ఇ 20 పెట్రోల్ వినియోగంపై ముందుకే

న్యూఢిల్లీ,ఆగస్ట్4నేషనలిస్ట్ వాయిస్:

దేశంలో పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ మిశ్రమాన్ని ఉపయోగించే ఇ20 పెట్రోల్ పాలసీ అమలుపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక స్పష్టత ఇచ్చింది. ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఎంపీ సంజయ్ సింగ్ అడిగిన ప్రశ్నకు పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. ఇ20 ఇంధన వినియోగం, పాత వాహనాల భద్రత, దీని వల్ల చేకూరే ప్రయోజనాలను కేంద్రం సమగ్రంగా వివరించింది. దేశవ్యాప్తంగా ఇ20 పెట్రోల్ వినియోగాన్ని దశలవారీగా వేగవంతం చేస్తున్నామని, ఈ పాలసీ ద్వారా ప్రధానంగా మూడు ప్రయోజనాలు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ముడి చమురు దిగుమతులపై భారత్ ఆధారపడటాన్ని తగ్గించడంతో పాటు, పెద్ద ఎత్తున విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేయడం దీని ప్రధాన లక్ష్యమని చెప్పింది.

శాకాంబరి అలంకారం తో వెలసిన రేణుక ఎల్లమ్మ తల్లి

ఘాన్సీమియా గూడ ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి కూరగాయలతో అలంకరణ

శంషాబాద్. ఆగస్టు 4. నేషనలిస్ట్ వాయిస్

. ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని కూరగాయలతో అలంకరించారు. శంషాబాద్ లోని ఘన్సిమియ్ గుడ ఎల్లమ్మ దేవాలయం వద్ద గత 15 రోజులుగా ఆషాడ మాసం వేడుకలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం శాకంబరి రూపంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఈవో వెంకన్న, అకౌంటెంట్ జూనియర్ అసిస్టెంట్ మహిపాల్ యాదవ్, ఆలయ పూజారులు పగుడాల శ్రీశైలం, మడపతి మల్లికార్జున్ ఆధ్వర్యంలో అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో అలంకరించారు. శాఖాంబరి రూపంలో అమ్మవారు భక్తులను విశేషంగా ఆకట్టు కున్నారు. శాకంబరి రూపంలో అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ కార్యక్రమంలో పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుగ్గిళ్ళ రామనాథ ముదిరాజ్, మాజీ సర్పంచ్ దేవిక జగన్ గౌడ్, పి జంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు పూసలపాటి యాదయ్య గౌడ్, గుగ్గిళ్ళ కృష్ణ ముదిరాజ్, గుగ్గిళ్ళ అర్జున్ ముదిరాజ్, కుమ్మరి వెంకటేష్, తదితరులు వేడుకలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

సింగరేణికి 'పీకే ఓసీ-2 డీప్ సైడ్' గని

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు సింగరేణి అధికారుల అభినందనలు...

- ఉపాధి అవకాశాల పెంపునకు నూతన ప్రాజెక్టు దోహదం...

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 04, పినపాక ప్రతినిధి.

మణుగూరు: పీకే ఓసీ-2 (గ్రూప్ రాజ-2) డీప్ సైడ్ గనిని సింగరేణి సంస్థ వేలంలో దక్కించుకోవడంలో విశేష కృషి చేసిన పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లును మంగళవారం సింగరేణి ఉన్నతాధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. మణుగూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కలయికలో, నూతన ప్రాజెక్టు సాధనలో ఎమ్మెల్యే చేసిన కృషికి అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎంలకు పలుమార్లు వినతిపత్రాలు:పీకే ఓసీ-2 డీప్ సైడ్ గని వేలంలో సింగరేణికే దక్కేలా చూడాలని కోరుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, అలాగే సింగరేణి ఉన్నతాధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. ఈ ప్రాజెక్టు సాధన కోసం ఆయన చేసిన నిరంతర కృషికి గాను సింగరేణి యాజమాన్యం ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ (జీఎం) దుర్గం రామచందర్, (ఎస్ఓ టు జీఎం) రామారావు, ఓసీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ (పీఓ) శ్రీనివాస చారి, పర్సనల్ విభాగం (ఏజీఎం) రమేష్, సివిల్ విభాగం (డీజీఎం) శివప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ స్వప్న, అకౌంట్స్ ఆఫీసర్ రమేష్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ అభివృద్ధితో పాటే ప్రాంత అభివృద్ధి:ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పీకే ఓసీ-2 డీప్ సైడ్ గని సింగరేణి సంస్థకు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నూతన ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధితో పాటు, ఈ ప్రాంతం కూడా అన్ని విధాలా పురోగతి చెందడానికి ఈ గని ఎంతో దోహదపడుతుందన్నారు. భవిష్యత్తులోనూ సింగరేణి అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి, అలాగే స్థానిక ప్రజల ప్రయోజనాల పరిరక్షణకు తాను నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

అశ్వాపురం వ్యవసాయానికి జీవనాడిగా మారెళ్లపాడు లిఫ్ట్

- మారెళ్లపాడు లిఫ్ట్‌తో తుమ్మల చెరువుకు గోదావరి జలాలు

- 30 వేల ఎకరాలకు సాగునీరు - ఎమ్మెల్యే పాయం

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 04, పినపాక ప్రతినిధి.

అశ్వాపురం మండల వ్యవసాయాభివృద్ధికి మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం జీవనాడిగా మారనుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బీజీ కొత్తూరు పంప్‌హౌస్ వద్ద మారెళ్లపాడు లిఫ్ట్‌కు సంబంధించిన ఇండక్షన్ మోటార్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.మారెళ్లపాడు లిఫ్ట్ ద్వారా తుమ్మల చెరువుకు గోదావరి జలాలను ఎత్తిపోసి, ఎడమ కాలువ ద్వారా 4,266 ఎకరాల ఆయకట్టుతో పాటు ఆరు గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 8 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు తెలిపారు. అలాగే కుడి కాలువ పూర్తయిన తర్వాత మరో 20 వేల ఎకరాలకు సాగునీరు అందించి మొత్తం 30 వేల ఎకరాలకు నీటి సౌకర్యం కల్పిస్తామని చెప్పారు.ప్రస్తుతం మారెళ్లపాడు లిఫ్ట్ పనులు 70 శాతం పూర్తయ్యాయని, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందించేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రైట్ కెనాల్ పనులకు వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామని, ప్రాజెక్టు నిర్మాణానికి రైతులు సహకరించాలని కోరారు.మారెళ్లపాడు లిఫ్ట్ ద్వారా చింతల చెరువు, ఎర్రబొక్కల చెరువు, తీగల చెరువు తదితర మొత్తం 10 చెరువులను నింపి చివరి ఎకరం వరకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ ప్రాజెక్టు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సంకల్పానికి కొనసాగింపేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పేర్ల మార్పులు, బేషజాలకు పోకుండా రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా పనులు పూర్తి చేస్తోందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం విలువ తెలిసి వస్తోంది: కెటిఆర్

వరద కాలువలోని రాంపూర్, రాజేశ్వర రావుపేట పంప్‌హౌస్‌ల నుంచి నీటిని ఎత్తిపోసి సుమారు 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందిస్తూ తెలంగాణ రైతుకు కాళేశ్వరం ప్రాజెక్టు భరోసాను ఇస్తుందని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని అబద్దాలు ప్రచారం చేసినా, ఈ నీటిని తమ పొలాల్లో చూస్తున్న తెలంగాణ రైతన్నలకు నిజాలేమిటో తెలుసని వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ఆరోపణలు తిప్పికొట్టారు. ఎస్సారెస్పీకి కాళేశ్వరం జలాలు ఎదురెక్కుతున్న వీడియోను షేర్ చేశారు.

ఉండ్రాతి వెంకన్న మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఆగస్టు 4

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉండ్రాతి వెంకన్న మృతదేహానికి నివాళులర్పించి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, సర్పంచులు గర్ధాస్ విక్రమ్, కూనూరు సాయికుమార్, మాజీ ఎంపీటీసీలు గాదె పారిజాత, ఎండి ఆమీర్, మాజీ సర్పంచ్ డోగిపర్తి జానకిరాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు మామిళ్ళ అశోక్,ఉప సర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, వార్డు మెంబర్లు మేకల రాములు, కూనూరు లక్ష్మమ్మ, నాయకులు మామిడి పాండురెడ్డి, ఆవుల శ్రీధర్, తాళ్ల వెంకటేశం, ఎడవల్లి నరసింహ, కూనూరు మల్లేశం, మేడి సిద్ధూ తదితరులు పాల్గొనడం జరిగింది.

ట్రెజరీ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ సర్వీస్ రూల్స్ కు సహకరించిన ఏలూరి శ్రీనివాసరావు కి కృతజ్ఞతలు

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 4

ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ లో దీర్ఘకాలంగాపెండింగ్లో ఉన్న సర్వీసెస్ రూల్స్ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి వర్యులు ఫైనాన్సు మినిస్టర్ గౌరవనీయులు భట్టి విక్రమార్క మల్లు ని పలుమార్లు కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చి ఆమోదింప చేయడంలో మరియు జీవో రావడంలో నిరంతరం కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు మరియుటీజిఎ జెఏసి టీ జి ఓ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి శ్యామ్ ని టీజీవో ఖమ్మం జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో, ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ గెజిటెడ్ సర్వీస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు , ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ నాన్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఉదయభాస్కర్ మరియు వారి కార్యవర్గ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది జరిగింది.ఈ సందర్భంగా డిపార్ట్మెంట్లో వివిధ కేటగిరీలలో ప్రమోషన్స్ ఇచ్చే విధంగా కృషి చేయమని అదే విధంగా ఫారిన్ సర్వీస్ పోస్టులు లలో ప్రమోషన్స్ వచ్చే విధంగా కృషి చేయమని ఏలూరు శ్రీనివాసరావు ని ట్రెజరీ అండ్ అకౌంట్స్ యూనియన్ బాధ్యులు కోరనైనది దానికి వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, ఎన్వి కృష్ణారావు, ఏ టి ఓ ప్రసన్న కుమార్, మహబూబాబాద్ టీజీవో జిల్లా అధ్యక్షులు ఎస్.కె రఫీ, హజార్ షరీఫ్, అస్వర్ హుస్సేన్, జ్యోతిరావు, సదానందం, రాజగోపాల చారి, రవీంద్ర గౌడ్, శిరీష, లావణ్య, ఉదయ భాస్కర్, రాధా, బాలు , వినయ్, మహేష్, పర్వేజ్, ట్రెజరీ అకౌంట్స్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ బాధ్యులు, నాన్ గెజిటెడ్ సర్వీసెస్ అసోసియేషన్ బాధ్యులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన సబ్ ట్రెజరీ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లు అప్రమత్తంగా ఉండాలి

- అభ్యంతరకర పోస్టులపై బాధ్యత గ్రూప్ అడ్మిన్ లదే

- గ్రూప్ అడ్మిన్‌లకు కీలక సూచనలు...

- అభ్యంతరకర పోస్టులు ఎవరైనా పెడితే వెంటనే అప్రమత్తమై తొలగించండి...

- వాట్సాప్ గ్రూపుల్లో చట్టవిరుద్ధ పోస్టులు వద్దు...

- సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్త...

- చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు...- సీఐ, సిహెచ్ ఎల్లయ్య...

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 04, పినపాక ప్రతినిధి.

అశ్వాపురం: వాట్సాప్ గ్రూపుల్లో సభ్యులు చేసే ప్రతి పోస్టుపై గ్రూప్ అడ్మిన్‌లు అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం సీఐ ఎల్లయ్య సూచించారు. గ్రూపులో ఎవరైనా సభ్యులు అభ్యంతరకరమైన, అసభ్యకరమైన, విద్వేషపూరితమైన లేదా చట్టవిరుద్ధమైన పోస్టులు, సందేశాలు, ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తే వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని తెలిపారు.అటువంటి పోస్టులు చేసే సభ్యులను వెంటనే గ్రూపు నుంచి తొలగించాలని, అవసరమైతే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని గ్రూప్ అడ్మిన్‌లకు సూచించారు. సోషల్ మీడియా వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, చట్టాన్ని ఉల్లంఘించే పోస్టులు సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రజలు సోషల్ మీడియాలో సమాచారాన్ని షేర్ చేసే ముందు దాని నిజానిజాలను నిర్ధారించుకోవాలని, పుకార్లు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, మత, కుల విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, అసత్య ప్రచారాలకు దూరంగా ఉండాలని సీఐ ఎల్లయ్య సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలను ప్రోత్సహించే లేదా అభ్యంతరకర పోస్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు."సోషల్ మీడియా ప్రజలకు ఉపయోగపడే వేదిక కావాలి... అపోహలు, అసత్య ప్రచారం, అభ్యంతరకర పోస్టులకు కాదు" అని సీఐ ఎల్లయ్య స్పష్టం చేశారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఆగస్టు 4

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ఒకటవ, రెండవ అంగన్వాడి సెంటర్ల పరిధిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ ధనమ్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తారీఖు నుండి 7వ తారీఖు వరకు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు. తల్లిపాల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు పట్టాలని, మరియు బిడ్డకు ఆరు నెలలు వచ్చేవరకు తల్లిపాలు ఇవ్వాలని, అదేవిధంగా ఏ ఇతర పదార్థాలు (తేనే, డబ్బాపాలు, నీరు) ఇవ్వకూడదని , ప్రస్తుతం ఉన్న గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరు నెలలు పూర్తయిన పాపకు అన్నప్రాసన చేయడం జరిగింది. అదేవిధంగా బేబీ జన్మోత్సవం సందర్భంగా రెండవ ఆడ పిల్లకు గౌను, తల్లికి చీర అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత నుండి భార్గవి జనరల్ స్పెషలిస్ట్, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి ,స్వప్న, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వసంతదేవి, వార్డ్ మెంబర్ అక్కెనపల్లి కలమ్మ, గర్భిణీలు ,బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

బాలల హక్కులు, రక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఆగస్టు 4

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీ సి పి యు) ఆధ్వర్యంలో మంగళవారం బాలల హక్కులు, బాలల రక్షణ మరియు బాలల సంక్షేమ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం సోషల్ వర్కర్ ఎం. మత్స్యగిరి మాట్లాడుతూ ప్రతి చిన్నారికి సురక్షితమైన వాతావరణంలో జీవించే హక్కు ఉందన్నారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, రక్షణతో పాటు సమగ్ర అభివృద్ధి ప్రతి చిన్నారి ప్రాథమిక హక్కులని పేర్కొన్నారు. పిల్లలపై ఎలాంటి హింస, వివక్ష లేదా నిర్లక్ష్యం జరగకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం కలిసి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. బాల్య వివాహాల నిషేధంపై అవగాహన కల్పిస్తూ, బాలికలకు 18 సంవత్సరాలు, బాలురకు 21 సంవత్సరాలు నిండకముందు వివాహం చేయడం చట్టవిరుద్ధమని తెలిపారు. ఇటువంటి వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థపై మాట్లాడిన ఆయన, 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టడం చట్టవిరుద్ధమని, బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటుందని వివరించారు.అనంతరం పోక్సో చట్టం, బాల కార్మిక వ్యవస్థ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్1098 సేవల గురించి వివరిస్తూ, పిల్లలకు సంబంధించిన సమస్యలు లేదా అత్యవసర పరిస్థితుల్లో 1098కు సమాచారం అందించవచ్చని, ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. భార్గవి, మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, స్కోప్ సంస్థ (ఎన్‌జీఓ) ప్రతినిధి బి. నరసింహరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐటీ హబ్స్ లు హైదరాబాదుకే పరిమితమా

33 జిల్లాలలో వికేంద్రీకరణ చేస్తే చాలా ప్రయోజనంగా ఉంటుంది

నేషనలిస్ట్ వాయిస్ టౌన్ రిపోర్టర్ యాద మారుతి ఆగస్టు 4

రకాల పరిశ్రమలు హైదరాబాదులో కేంద్రీకరణ చేయకుండా 33 జిల్లాలలో వికేంద్రీకరణ చేస్తే చాలా ప్రయోజ నంగా ఉంటుందని దీని ద్వారా యువత కు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని యువత వాపోతున్నారు.ఐటి మరియు పలు రకాల పరిశ్రమలు హైదరాబాద్ కి పరిమితం చేయకుండాతెలంగాణా లోని అన్ని జిల్లాలకు వికేంద్రీకరణ చేస్తే స్థానిక యువతకు ఉపాధి లభిస్తుంది. అన్ని జిల్లాలు ఆర్థికంగా అభివృద్ధి జరుగుతుంది. తద్వారా యువత కు ఉపాధి గురించి వలసలు నివారించవచ్చును. అని యువత తల్లి దండ్రులు చెబుతున్నారు. స్థానికంగా అధిక సంఖ్యలో ఉద్యోగాలు లభిస్తాయి కుటుంబాలు విడిపోకుండా సకుటుంబ సపరివారంగా ఒక చోట ఉంటారు. అన్ని జిల్లాల యందు స్థిరాస్తి రంగం అభివృద్ధి చెందుతుంది. చిన్నచిన్న స్థానిక వ్యాపా రాలు పెరుగును. మన ప్రభుత్వానికి అన్ని జిల్లాల నుండి ఆదాయం వస్తుంది. యువత ఉపాధికి హైదరాబాదు లాంటి మహానగరాలకు వలస వెళ్లకుండా గ్రామాల యందు ఉంటారు. ఇప్పటి పరిస్థితి చూస్తే యువత లేక గ్రామాలు బోసిపోయి ఉన్నవి వృద్ధాప్యంలో ఉన్నవారు చాలా వరకు వారి ఇంటి యువత లేక సతమతమవుతున్నారు హైదరాబాదునకు చాలా పెనుబారం తప్పును. ట్రాఫిక్ సమస్యలు ఉండవు అక్కడి భూముల ధరలకు రెక్కలు రావు.అద్దెల ఇండ్లు నియంత్రణలోకి వచ్చును ముఖ్యంగా వాతావరణ కాలుష్యం చాలా చాలా వరకుతగ్గును. త్రాగునీరు విద్యుత్తు ఉత్పత్తి ఆదా అవుతుంది . ఎందుకు మన ప్రభుత్వాలు ఆలోచించుట లేదని పలువురు యువత కోరుతుంది.సత్వరమే ప్రభుత్వంలో ప్రణాళికలు సిద్ధం చేసి నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తున్నారు .ఇలా చేస్తే ప్రతి గ్రామం గుప్పుల కాలం నాటి స్వర్ణ యుగము లాగా విలసిల్లుతవిఅని యువత ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు.

పార్టీ బలోపేతంలో యువత ముందుండాలి

- సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి-జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్

రాయికల్, ఆగస్టు 04(మన నేషనలిస్ట్)

కాంగ్రెస్ పార్టీ బలోపేతంలో యువత కీలక పాత్ర పోషించాలని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బీరం రాజేష్ అన్నారు.మంగళవారం రాయికల్ పట్టణంలో పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ యువతకి అవకాశాలు కల్పిస్తుందని కష్టపడ్డ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి అర్హులైన వారికి చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు.రాజకీయాల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని ప్రతి యువకుడు ప్రజాసేవ లక్ష్యంగా రాజకీయాల్లోకి రావాలని సూచించారు.యువత తమ ప్రతిభ,సేవా దృక్పథం,నిబద్ధతతో ప్రజలకు చేరువై పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావడంతో పాటు సామాజిక సేవలో ముందుండాలని కోరారు.దేశాభివృద్ధి, రాష్ట్ర ప్రగతిలో యువశక్తి కీలకమని పార్టీ బలోపేతానికి యువత ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ యువతకు సముచిత ప్రాధాన్యతతో పాటు నాయకత్వ అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రానున్న ఎంపీటీసీ,జడ్పిటిసి ఎన్నికల్లో యువత చురుకైన పాత్ర పోషించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ బలుస సాయి,అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కర్నె భూమా రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల శివ,రాయికల్ పట్టణ యూత్ నాయకులు అల్లె పురుషోత్తం,అనుమల్ల చింటూ,కాశిరెడ్డి సంజీవ్,మోర చైతన్య,గుండేటి రూపేష్,నరంశెట్టి మనోజ్,గట్టు బంటు,సింగని వరుణ్,శ్రీరాముల సాయి,పడిగెల నరసింహ,కొత్తపెల్లి అరవింద్, శివ,శ్రీకాంత్, సాయి,హరీష్,జలపతి,మధు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

రెండు లక్షల రూపాయల విలువైన సౌండ్ సిస్టం

గ్రామపంచాయతీకి అందజేసిన దిద్యాల నరేష్ కుమార్

సర్పంచ్ సుమలత రాజుకు అందజేసిన పంచాయతీ సభ్యుడు నరేష్ కుమార్.

శంషాబాద్, ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్.

పెద్ద తూప్రా గ్రామపంచాయతీ నాల్గవ వార్డు సభ్యుడు దిద్యాల నరేష్ కుమార్ 2 లక్షల రూపాయల విలువైన సౌండ్ సిస్టం గ్రామపంచాయతీకి అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. సౌండ్ సిస్టం, మైకులు, మౌత్ పీస్లు, లోడ్ స్పీకర్లు మెహర అవెన్యూస్ సంస్థ ద్వారా గ్రామ సర్పంచ్ అంకం సుమలత రాజు యాదవ్, గ్రామ కార్యదర్శి రాజేష్ గౌడ్ కు మంగళవారం అందజేశారు, ప్రతి ఏటా గ్రామంలో జరిగే బోనాల వేడుకలు శివరాత్రి వేడుకలు శ్రీరామనవమి హనుమాన్ జయంతి దసరా నవరాత్రులు వినాయక నవరాత్రులు లాంటి వేడుకలకు సౌండ్ సిస్టం అద్దెకు తేవడం వల్ల పెద్ద ఎత్తున వృధా ఖర్చు జరుగుతున్నదని భావించి వీటిని గ్రామపంచాయతీకి అందజేస్తున్నట్లు నరేష్ కుమార్ తెలిపారు. ఇకపై గ్రామంలో ఏ దైవకార్యం జరిగిన వీటిని వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విశాల హృదయంతో వీటిని అందజేసిన నరేష్ కుమార్ ను సర్పంచ్ సుమలత రాజు యాదవ్ తో పాటు గ్రామపంచాయతీ సభ్యులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిద్యాల శేఖర్, పంచాయతీ సభ్యులు నల్లోల్ల అశోక్, మైల యాదయ్య, మహిళ విద్యా చరణ్, దిద్యాల నరేష్ కుమార్, బుద్ధం స్రవంతి శివ యాదవ్, నల్లోల్ల శృతి చెన్నకేశవ, బొగ్గుల సురేష్ గౌడ్, విద్యాల సునీత రాజు, కేతావత్ లీలాబాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 7వ తేదీన ఓబీసీ మహాసభను విజయవంతం చేద్దాం.. దొగ్గలి శ్రీధర్ పిలుపు

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

బెంగళూరు లో జరిగే బిసి రిజర్వేషన్ల అధ్యయ్లు.. బీసీలకు ఆరాధ్యులు బిపి మండల్ డే సందర్భంగా ఆగస్టు7 తేదీన అఖిలభారత జాతీయ ఓబిసి 11వ మహాసభను జ్ఞాన జ్యోతి ఆడిటోరియంలో వేదికగా చేసుకొని డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ సాక్షిగా దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరించుదాం అని వృత్తులు వేరైనా.. బీసీలమంతా ఒక్కటే అని, మేమెంతో మాకంతా దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమ రాజకీయ నిర్మాణం చేపడదాం అనే నినాదంతో గల్లీ నుంచి , గ్రామాల నుండి , మండలాల నుండి , జిల్లాల నుండి బిసి ఉద్యమకారులు తరలి రావాలని 11వ ఓబిసి మహాసభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు దొగ్గలి శ్రీధర్ పిలుపునిచ్చారు..

విద్యార్థులందరూ ఆన్లైన్లో నమోదు చేయాలి

మండల విద్యాధికారి బషీర్ అహ్మద్

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

లింగాల మండల పరిధిలోని ఎంపీపీఎస్ దత్తారం జీలుగు పల్లి జీలుగు పల్లి తండా ఇందులో భాగంగా ప్రతి పాఠశాలలో విద్యార్థులందరూ ఆన్లైన్లో నమోదు చేయాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ సూచించడం జరిగింది . మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అభ్యసన సామర్థ్యాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ సి ఆర్ పి, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



శ్రీనన్న ఆత్మీయ భరోసా

ప్రతి పేద కుటుంబ నమ్మకానికి ప్రతీక

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 4

మంగళవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలకి పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు చేతుల మీదగా అందజేయటం జరిగినది. ఇంట్లో వ్యక్తి మరణించి సోఖసంద్రంలో వున్న ప్రతి కుటుంబానికి నేను వున్న మీకు అని శ్రీనన్న అందిస్తున్న ఆర్థిక భరోసా పొందిన కుటుంబసభ్యులు రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

ఖాదర్ బాబా ను శాలువాతో సత్కరించిన సత్యనారాయణ - రామక్రిష్ణ

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 4

ఖమ్మం జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా ను ఘనంగా శాలువతో సన్మానిస్తున్న టిడిపి మండల అధ్యక్షుడు పుచ్చకాయల సత్యనారాయణ, సీనియర్ నాయకులు పుచ్చకాయల రామకృష్ణ

పచ్చదనాన్ని పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

పెద్ద షాపు తండా సర్పంచ్ సభావాత్ రవి నాయక్ పిలుపు

శంషాబాద్. ఆగస్టు 4. నేషనలిస్ట్ వాయిస్ .

గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించడం కోసం ప్రతి ఒక్కరు తమ ఇళ్ళ ముందు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పెద్ద షాపులు తండా సర్పంచ్ రవి నాయక్ పిలుపునిచ్చారు . హైదరాబాద్ బెంగళూరు జాతీయ రహదారి నుండి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకవర్గం చేపడుతున్న మొక్కలు పెంచే కార్యక్రమానికి గ్రామస్తులందరూ సహకరించాలని సూచించారు. పచ్చదనం ఉంటేనే సరి అయిన సమయంలో వర్షాలు కురుస్తాయని దాని ద్వారా గ్రామస్తులకు స్వచ్ఛమైన ప్రాణవాయువు లభించడంతోపాటు భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. విద్యుత్ స్తంభాల కింద చెట్లను పెంచడం వలన తరచుగా విద్యుత్ అధికారులు వాటిని నరికి వేస్తున్నారని అలాంటి పరిస్థితి రాకుండా ఉండడం కోసం విద్యుత్ వైర్లు ఉన్నచోట తక్కువ ఎత్తులో పెరిగే పళ్ళ మొక్కలను పెంచుతున్నట్లు రవి నాయక్ తెలిపారు. గ్రామస్తులందరూ సహకరించి మొక్కలు పెంచడంతోపాటు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వనజ గోపాల్ నాయక్. గ్రామ కార్యదర్శి విజయభాస్కర్. మాజీ ఎంపీటీసీ గోపాల్ నాయక్. మాజీ సర్పంచ్ ఇశ్రా నాయక్. వార్డ్ మెంబర్స్ దేవ్ సింగ్ నాయక్, దేవేందర్ నాయక్, లాలియా నాయక్, మంగ్యా నాయక్, శాంతా శంకర్ నాయక్, గ్రామ పెద్దలు హిరియానాయక్ మోహన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, నారియా నాయక్, బాబులాల్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పని ప్రదేశంలో పాముకాటుతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుని కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

- గొరిగే సోములు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఆగస్టు 4

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు ఉంద్రాతి వెంకన్న పని ప్రదేశంలో పాముకాటుకు గురై దురదృష్టవశాత్తు మృతి చెందడం అత్యంత బాధాకరమని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గొరిగే సోములు అన్నారు.మంగళవారం భవన నిర్మాణ కార్మిక సంఘం రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో మునిపంపుల గ్రామంలో వెంకన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా గొరిగే సోములు మాట్లాడుతూ, భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు ప్రతిరోజూ ప్రాణాలను పణంగా పెట్టి ఉపాధి పొందుతున్నారని, ఇటువంటి ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ శాఖ ద్వారా అందాల్సిన ప్రమాద బీమా, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, ఎక్స్‌గ్రేషియా మరియు ఇతర అన్ని ఆర్థిక సహాయాలను ఆలస్యం లేకుండా మంజూరు చేసి, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల భద్రత కోసం పని ప్రదేశాల్లో యజమానులు తగిన రక్షణ చర్యలు చేపట్టేలా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన భద్రతా ప్రమాణాలు అమలు చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష,

కార్యదర్శులు వంగాల మారయ్య,బుద్ద ప్రసాద్, నాయకులు బూడిద ముత్యాలు, బూడిద నర్సింహా,గాదె గౌరీ శంకర్,జిట్ట వెంకన్న, బూడిద స్వామి,గట్టు మోహన్,మాస్కు వెంకన్న, గట్టు నగేష్ కార్మికులు, గ్రామ ప్రజలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏటీసీల తో ఉపాధి అవకాశాలు మెరుగు యువతకు ఆధునిక శిక్షణ అందిస్తాం

- విదేశాల్లో ఉద్యోగాలు కల్పించేందుకు ట్రైనింగ్ ఇప్పిస్తాం - మంత్రి వివేక్ వెంకటస్వామి

నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 4

రుద్రంగిలో రూ.45 కోట్లతో ఏటీసీ కేంద్రానికి భూమి పూజ, అలాగే రూ.40 లక్షలతో సీసీ రోడ్డు పనులకు మంత్రి వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన హాజరైన డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణా శాఖ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లతో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో మంగళవారం కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌తో కలిసి రూ.45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో రూ.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు డైరెక్టర్ ఉపాధి కల్పన అండ్ శిక్షణ శాఖ ఐఏఎస్ ఏ నిర్మల క్రాంతి వెస్లీ, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి శంకుస్థాపన చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ గీతం జయ జయహే తెలంగాణ వినిపించారు. మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పెన్షన్లకు సంబంధించిన కీలక ప్రకటన చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రూ. 4000 వేల కోట్లతో 65 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఐటీఐలను రాష్ట్ర ప్రభుత్వం ఆధునీకరిస్తోందన్నారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించామని, ఏటీసీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు. జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకొని విదేశీ భాషల శిక్షణ అందిస్తున్నామని, రుద్రంగికి జర్మన్ భాషా శిక్షకుడిని పంపించి 100 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ ఉపయోగ పడే విధంగా ఏటీసీల్లో నూతన కోర్సులు ప్రవేశ పెడతామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి కలెక్టర్లు, ఎస్పీలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ..రుద్రంగిలో 1986లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటై విద్యాభివృద్ధికి దోహదపడిందన్నారు. మూడపల్లిలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో 2500 మంది విద్యార్థులు చదివే అవకాశం ఉందని వివరించారు. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యులను చేస్తున్నామని తెలిపారు. పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ రోడ్లు అభివృద్ధి చేయిస్తున్నామని, విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయించామని వివరించారు. త్వరలో హ్యామ్ ద్వారా వివిధ రోడ్లు అభివృద్ధి చేస్తామని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు కోసం

రూ.45 కోట్ల భూసేకరణ చేపట్టామని తెలిపారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయని వివరించారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని, ఆలయ విస్తీర్ణం పెరుగుతుందని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వేములవాడ రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, మూలవాగుపై రెండో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం పక్కగా అమలు చేస్తోందన్నారు. రుద్రంగి ఏటీసీలో 288 మంది విద్యార్థులు ఏడు కోర్సుల్లో శిక్షణ పొందే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. మర్రిపల్లిలో రైతు విజ్ఞాన కేంద్రం, ఆధునిక గోశాల కోసం చెరో 40 ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు.

పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ

ఏటీసీల ద్వారా ప్రస్తుత పరిశ్రమలకు ఉపయోగపడే శిక్షణ ఇస్తారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ప్రత్యేక చొరవతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లు ఏర్పాటు అవుతున్నాయని వివరించారు. ప్రస్తుత మార్కెట్ డిమాండ్ అవసరమైన కోర్సులు రూపొందించారని తెలిపారు. ఏటీసీల్లో ఏడు కోర్సులు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఏఐ, డ్రోన్ టెక్నాలజీ, ఇతర ఆధునిక కోర్సులలో శిక్షణ అందించి.. ఉపాధి అవకాశాలు కూడా వస్తాయని తెలిపారు. నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. స్థానిక ఏటీసీ కేంద్రం ఈ ప్రాంతం వారికి చాలా కీలకమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకుల తిరుపతి, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ ముకుంద రెడ్డి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, డీఎస్పీ శ్రీనివాసులు, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసాచారి, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, మైనింగ్ శాఖ ఏడీ క్రాంతి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, సర్పంచ్ గండి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నట్లు నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు.నగరపాలక సంస్థ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 59వ డివిజన్‌లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం 60వ డివిజన్‌లో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు మరియు సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈ పనులు పూర్తయిన అనంతరం స్థానిక కాలనీల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని, అభివృద్ధి పనులను నాణ్యతతో పాటు నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు కార్పొరేటర్లు మజీద్ హుస్సేన్, నసీం సుల్తానా ఇబ్రహీం, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధితు ల కు సేవే పరమార్థం

ఆపన్న హస్తం. అందించడమే లక్ష్యం

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సూచనే మా నిర్ణయం

మాజీ యం.పి.టి సి. జక్క మహబూబ్ రెడ్డి

తొర్రూరు ఆగస్టు 04 (నేషనలిస్ట్ వాయిస్)

తొర్రూరు మండలం కంటయపాలెం గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ సాయిలు ఇటీవలఅనారోగ్య,సమస్యతో మహబూబాబాద్ లోని హాస్పిటలో సర్జరీ పూర్తి చేసుకుని ఇంటికి రాగా నేడు వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న జక్కా. మహబూబ్,రెడ్డి .అనంతరం తొర్రూరు మండలం, మడిపల్లి గ్రామానికి చెందిన పబోజు. మునికంటా యపాలెంనుంచిమడిపల్లివెళ్తుండగా, ప్రమాదవ శాత్తు టూ వీలర్ పై నుండి కిందపడి సిరి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా విషయం తెలుసుకున్న మహబూబ్ రెడీ వారిని పరామర్శించి వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకునీ ముని త్వరగా కోలుకొని పూర్తి ఆరోగ్యంగా తిరిగి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. వీరి వెంట మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి, ఉద్యమకారుల ఫోరం స్టేట్ కన్వీనర్ వాసి రెడ్డి నరసింహారెడ్డి, వల్లపు రాఘవులు,మహంకాళి సంపత్, పంజాల అల్లూరు,యర్రం రాజు యాదవ్, బొల్లికొండ రాజకుమార్, రాగి పూర్ణ చారి, ఈదునూరి కుమార్, మేడ మహేందర్, బొల్లికొండ ఉపేందర్, బొల్లికొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 10న జైల్ భరో కార్యక్రమం జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు పిలుపు

నేషనలిస్ట్ వాయిస్, మోటకొండూర్, ఆగస్టు 4, 2026:

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న జరగనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు.సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలో గోసంగి పరమేశ్వర్ అధ్యక్షతన జరిగిన సెమినార్ లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని, కనీస మద్దతు ధరకు చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 10న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.కార్యక్రమంలో కొల్లూరి ఆంజనేయులు, గోసంగి పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట కోర్టులో విధులను బహిష్కరించిన న్యాయవాదులు

నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఆగస్టు 4

న్యాయవాది మల్లయ్య హత్యకు నిరసనగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట కోర్టులో విధులను బహిష్కరించిన న్యాయవాదులు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కోర్టు పరిధిలోని మల్లయ్య అనే న్యాయవాదిపై తీవ్రంగా దాడి చేసి హత్య చేసిన దానికి నిరసనగా రామన్నపేట కోర్టు పరిధిలో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి మజీద్ మాట్లాడుతూ సభ్య సమాజంలో హత్యలతో సమస్యలు పరిష్కారం కావని న్యాయవాదిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఐ లు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామీడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాది మల్లయ్య ను హత్య అంటే న్యాయవ్యవస్థపై హత్య అని అన్నారు.దాడులు హత్యల సంస్కృతిని మానుకోవాలని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలరాజు, ప్రధాన కార్యదర్శి యాదాసు యాదయ్య, ఉయ్యాల హనుమంతు గౌడ్, బాతరాజు అశోక్ కుమార్, అమానుల్లా ఖాన్, నోముల స్వామి గడ్డం నరసింహ,సతీష్ రెడ్డి అజీజుద్దీన్,సురేష్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

గౌరిపల్లి గ్రామ పంచాయతీలో ఇంటింటికి మొక్కలు పంపిణీ గ్రామ సర్పంచ్ కళ్యాణ్ నాయక్

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

హరితహారం కార్యక్రమంలోభాగంగా మంగళవారం తల కొండపల్లి మండల పరిధిలోని గౌరిపల్లి, గౌరిపల్లితండా లో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కళ్యాణ్ నాయక్ మరియు ఉపసర్పంచ్ రమేష్ యాదవ్ గారు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించి గ్రామాన్ని పచ్చదనంతో నింపాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అరుణజ్యోతి,మాజీ సర్పంచ్ నరేందర్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొని మొక్కల పంపిణీలో భాగస్వాములయ్యారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని పరామర్శించిన అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో గాయపడడం జరిగింది. ఈ విషయం తెలుసుకొని వెల్దండలోని యోన్నమ్స్ హాస్పిటల్ లో అతని పరామర్శించి తగు ఆరోగ్య సూచనలు సలహాలు అందించి అక్కడి వైద్యులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించిన.. టిపిసిసి ఉపాధ్యక్షులు,డిసిసి అధ్యక్షులు& అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

ఆచార్య బాలకృష్ణ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

కరీంనగర్ నగరంలోని 38వ డివిజన్ పరిధిలోని కేఎస్ గార్డెన్‌లో ఆచార్య బాలకృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని భారత స్వాభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగ సమితి, యువభారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం యోగ సాధకులకు ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఔషధ మొక్కలు, యోగాభ్యాసం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి యోగా దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవసాని సరస్వతి సత్యనారాయణ, కార్పొరేటర్లు మాసం గణేష్, తాటి ప్రభావతి, యోగ నిర్వాహకులు ముత్యాల రమేష్, యోగ కమిటీ సభ్యులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నంలో పెన్షన్ దరఖాస్తులకు చివరి అవకాశం

రేపు (ఆగస్టు 5) సాయంత్రం 5 గంటల వరకు గడువు ఎంపీడీవో వెల్లడి

శంకరపట్నం , ఆగష్ట్ 4 (నేషనలిస్ట్ వాయిస్) :

కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శంకరపట్నం మండల పరిధిలోని 27 గ్రామ పంచాయతీల్లో వివిధ సామాజిక భద్రతా పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోందని ఎంపీడీవో తెలిపారు. వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేయూత పెన్షన్‌కు అర్హులైన వారు ఇంకా దరఖాస్తు చేసుకోకపోతే ఆగస్టు 5, 2026 సాయంత్రం 5 గంటలలోపు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు సమర్పించాలని సూచించారు. దరఖాస్తుదారులు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలు, సంబంధిత పత్రాలతో పాటు హాజరై దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. గడువు ముగిసిన అనంతరం అందిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉండకపోవచ్చని అధికారులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, గ్రామాల్లోని ప్రజలకు విస్తృతంగా సమాచారం చేరేలా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలని ఎంపీడీవో విజ్ఞప్తి చేశారు.

బాకారం కొత్తకుంటపల్లి గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు

- ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ

- గ్రామాల సర్పంచులు తగిలి విష్ణు, జ్ఞానేశ్వర్ రెడ్డి

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

లింగాల మండలంలోని బాకారం గ్రామంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ గిరిజ సమక్షం లో సర్పంచ్ విష్ణు అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు ప్రోగ్రాము జరుపుకోవడం జరిగింది. ఈ సమావేశంలో తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. పాల్గొన్నవారు పంచాయతీ సెక్రెటరీ నాగి రెడ్డి స్కూల్ టీచర్ కావ్య అంగన్ వాడి టీచర్ కళావతి తల్లులు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తకుంటపల్లి విలేజ్ లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ పావని సమక్షం లో సర్పంచ్ జ్ఞానేశ్వర్ రెడ్డి అధ్యక్షతన తల్లిపాల వారోత్సవాలు ప్రోగ్రాము జరుపుకోవడం జరిగింది ఈ మీటింగులో తల్లిపాల ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. పాల్గొన్నవారు.స్కూల్ టీచర్స్ అంగన్ వాడి టీచర్స్ తల్లులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిలిపివేయాలని నోటీసులు జారీ

సుల్తానాబాద్, ఆగస్టు-04 నేషనలిస్ట్ వాయిస్

సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామంలో చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే నిలిపివేయాలని గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. నోటీసు సంఖ్య 01/2026 జూలై ఇరవై ఆరవ తేదీన పలువురు నిర్వాహకులకు నోటీసులు అందజేసినట్లు ఆయన తెలిపారు.గ్రామపంచాయతీ పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు పంచాయతీ దృష్టికి రావడంతో, సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ గ్రామపంచాయతీ సమావేశంలో గ్రామంలో ఎలాంటి బెల్ట్ షాపులు నిర్వహించకూడదని తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు.నోటీసు అందుకున్న నిర్వాహకులు వెంటనే బెల్ట్ షాపుల నిర్వహణను నిలిపివేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి కొనసాగిస్తే తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం రెండు వేల పద్దెనిమిది, బీఎన్ఎస్ సెక్షన్ 270, రాష్ట్ర ఎక్సైజ్ చట్టంలోని సెక్షన్ ముప్పై నాలుగు ప్రకారం పోలీసుల సహకారంతో క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ విషయమై ఎక్సైజ్ అధికారులు, ఎస్ఐ, మండల పంచాయతీ అధికారి, సుల్తానాబాద్ కి సమాచారం అందించనున్నట్లు తెలిపారు.

ప్రజల్లో సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపై చైతన్యం పెంచాలి

రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 4

గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకురావాలని జిల్లా ఎస్పీ గారు అధికారులకు సూచించారు మంగళవారం రోజున రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలు, విధుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని,అలాగే రౌడీషీటర్లు, గంజాయి, పేకాట, గ్రానా బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాను. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు,యువతకి గంజాయి వలన కలుగు అనర్థాలపై,సైబర్ నేరాలపై , రోడ్డు ప్రమాదలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ రవీందర్, ఎస్.ఐ మోతిలాల్, సిబ్బంది ఉన్నారు.

నకిలీ ఎరువుల వ్యాపారంపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు

872 నకిలీ డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం, 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు, 7 మంది అరెస్టు, రైతులు లైసెన్స్ పొందిన డీలర్ల నుంచే ఎరువులు కొనుగోలు చేయాలి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

నాగర్ కర్నూల్ జిల్లాలోని రైతుల ప్రయోజనాలను పరిరక్షించడం, నాణ్యమైన వ్యవసాయ ఇన్‌పుట్లు అందుబాటులో ఉండేలా చూడడమే జిల్లా యంత్రాంగం అత్యున్నత ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. రైతులను మోసం చేస్తూ నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, రవాణా, విక్రయాలకు పాల్పడే వ్యక్తులు, ముఠాలపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ స్పష్టం చేస్తూ, మంగళవారం ఉదయం పత్రికా ప్రకటన విడుదల చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇటీవలే నకిలీ డైఅమ్మోనియం ఫాస్ఫేట్ (డీఏపీ) ఎరువులు విక్రయిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు జిల్లా పరిపాలన, వ్యవసాయ శాఖ, పోలీసు శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. బిజినపల్లి, తిమ్మాజిపేట, తాడూరు, కల్వకుర్తి మండలాల్లో నిర్వహించిన ఆకస్మిక దాడుల్లో ప్రముఖ ఎరువుల కంపెనీల పేర్లతో నకిలీ లేబుళ్లు అతికించిన మొత్తం 872 డీఏపీ ఎరువుల బ్యాగులు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ కేసులకు సంబంధించి బిజినపల్లి పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ.187/2026), తాడూరు పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ.96/2026), కల్వకుర్తి పోలీస్ స్టేషన్ (జతీ. చీశీ.263 /2026)లలో భారతీయ న్యాయ సంహిత (దీచీూ), ట్రేడ్ మార్క్స్ చట్టం, ఎరువుల (నియంత్రణ) ఉత్తర్వులు1985లోని సంబంధిత నిబంధనల కింద మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.నకిలీ ఎరువుల అక్రమ రవాణా, నిల్వ, సరఫరా వ్యవహారంలో మొత్తం తొమ్మిది మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించామని, వారిలో ఏడుగురిని అరెస్టు చేయగా, పరారీలో ఉన్న మరో ఇద్దరిని పట్టుకునేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఎరువుల నమూనాలను రాష్ట్ర ఎఫ్‌సీఓ నాణ్యత నియంత్రణ ప్రయోగశాలకు పంపగా, రసాయన విశ్లేషణలో నత్రజని, భాస్వరం వంటి కీలక పోషక ప్రమాణాల్లో తీవ్ర లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. దీంతో వాటిని అధికారికంగా నాన్-స్టాండర్డ్ / నకిలీ ఎరువులుగా ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ వెల్లడించారు. నిందితులపై నిత్యావసర వస్తువుల చట్టం1955లోని సెక్షన్ 3, 7తో పాటు ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా, నిత్యావసర వస్తువుల చట్టంలోని సెక్షన్ 6ూ ప్రకారం స్వాధీనం చేసుకున్న ఆస్తులను జప్తు చేసే రెవెన్యూ ప్రక్రియను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ నాగర్ కర్నూలు జిల్లాలోని రైతులకు పలు సూచనలు చేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను తప్పనిసరిగా లైసెన్స్ పొందిన డీలర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ూూజూ), రైతు సేవా కేంద్రాలు వంటి అధికారిక విక్రయ కేంద్రాల నుంచే కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలుకు తప్పని సరిగా అధికారిక బిల్లు లేదా రసీదు తీసుకోవాలని, బిల్లు లేని వస్తువులను ఎట్టి పరిస్థితు ల్లోనూ కొనుగోలు చేయవద్దని,

గుర్తింపు లేని వ్యక్తులు, రిజిస్టర్ కాని వ్యాపారులు లేదా అనధికార రవాణా వాహనాల ద్వారా ఎరువులు విక్రయించిన ట్లయితే వాటిని కొనుగోలు చేయరాదని రైతులకు హెచ్చరించారు. నకిలీ ఎరువుల విక్రయాలు, అనుమానాస్పద నిల్వలు లేదా అనధికార విక్రేతల గురించి సమాచారం తెలిసిన వెంటనే స్థానిక మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ) లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో నకిలీ ఎరువుల అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా నిరంతరం కొనసాగుతుందని, రైతులను మోసం చేసే వ్యక్తులు ఎంతటి వారైనా చట్టం ముందు నిలబెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా స్పష్టం చేశారు.

పదర మండలంలో నూతన మండల సమీకృత కార్యాలయ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

రక్షక భట నిలయానికి కేటాయించిన భూమిని వెంటనే పోలీసు శాఖకు బదిలీ చేయాలి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలానికి ప్రతిపాదిత నూతన మండల సమీకృత కార్యాలయ భవన నిర్మాణానికి సంబంధించి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక సమీపంలో ఉన్న సుమారు 35 గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి, కార్యాలయ భవన నిర్మాణానికి అనుకూలత, రాకపోకల సౌలభ్యం, భవిష్యత్ అవసరాలు, ప్రభుత్వ శాఖల సమీకరణకు అవసరమైన మౌలిక సదుపాయాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా నూతన మండల సమీకృత కార్యాలయ భవనం నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు అవసరమైన భూ సంబంధిత ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఒకే చోట అన్ని ప్రభుత్వ శాఖల సేవలు అందుబాటులోకి వచ్చేలా కార్యాలయ సముదాయం నిర్మాణం చేపట్టడం ద్వారా పరిపాలనా సేవలు మరింత సమర్థవంతంగా అందుతాయని ఆయన తెలిపారు.అనంతరం పదర మండలంలో ప్రతిపాదిత నూతన రక్షక భట నిలయం కోసం గతంలో కేటాయించిన 3 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ అధికారులు ఆ స్థలం ఇప్పటికే రక్షక భట నిలయం నిర్మాణం కోసం గుర్తించి కేటాయించబడిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్, సంబంధిత భూమిని ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే పోలీసు శాఖకు అధికారికంగా బదిలీ చేసే ప్రక్రియను పూర్తి చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. భూమి బదిలీ అనంతరం నిర్మాణ పనులకు అవసరమైన తదుపరి చర్యలను వేగంగా చేపట్టేలా సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ అభివృద్ధి పనులకు సంబంధించిన భూసేకరణ, భూ బదిలీ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర, తహసిల్దార్ , రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎస్ఐ, రెవెన్యూ సిబ్బంది, పోలీసు శాఖ అధికారులు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలి

- పుస్తకాలను చదివించడం ద్వారా పిల్లల్లో ఆసక్తి పెరుగుతుంది

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి నిర్మల్...

చిన్నారులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మంగళవారం సోన్ మండల కేంద్రంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఎంపిపిఎస్ పాఠశాలను తనిఖీ చేసి పాఠశాలకు సంబంధించిన వివరాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య, మధ్యాహ్న భోజనం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు విద్యార్థులంతా క్రమం తప్పకుండా బడికి వచ్చే విధంగా చూడాలన్నారు. విద్యార్థులతో ఇంగ్లీషు కథలు చదివిపించి, ప్రశ్నలు అడిగి వారి నుంచి జవాబులు రాబట్టారు. సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి, వారికి పెన్నులు బహుమతులుగా ఇచ్చారు. పిల్లలకు అర్థం కాని పదాలను బోర్డు మీద రాసి వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పుస్తకాలను చదివించడం ద్వారా భాషా జ్ఞానం, సబ్జెక్టుపై నైపుణ్యం పెరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో రోజూ కొంత సమయం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు కథలు చదివిపించాలన్నారు. సరికొత్త పద్ధతుల ద్వారా విద్యార్థులకు చదువు నేర్పిస్తే, వారికి నేర్చుకోవాలన్న ఆసక్తి కలుగుతుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలకు సంబంధించిన వివరాలన్నీ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు, ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ ఇప్పటివరకు పూర్తయిన సిలబస్ అడిగారు. భౌతిక శాస్త్ర సబ్జెక్టులో దర్పణాల పాఠంలో నుంచి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. జవాబులు చెప్పిన విద్యార్థులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. వారికి పెన్నులను బహుమతులుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సబ్జెక్టులోని అన్ని విషయాలు నిత్య జీవితానికి ముడిపడి ఉంటాయని, ఆ విషయాలను అన్వయించుకొని చదవడం వల్ల సారాంశం సులభంగా అర్థమయ్యి, మర్చిపోకుండా ఉంటామని తెలిపారు. ఈ తనిఖీలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ సంతోష్, ఎంపీవో ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ నల్గొండ ఆగస్టు 4

మంగళవారం నల్గొండలోని ఎన్ జి ప్రభుత్వ కళాశాలలో మంగళవారం సంక్షేమ,పోలీస్, ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం, కళాశాల ఎన్ ఎస్ ఎస్,ఎన్ సి సి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన " 10 కోట్ల మాదక ద్రవ్య రహిత ప్రతిజ్ఞ "మెగా ప్రచార కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రస్తుతం యువత సామాజిక మాధ్యమాలు, డిజిటల్,డ్రగ్స్ ,మద్యం,సిగరెట్ వంటి వ్యసనాలకు బానిసలు కావడం వల్ల వీటి వినియోగం పెరిగిందని కలెక్టర్ అన్నారు.ఒకప్పుడు డబ్బున్న వారికి మాత్రమే అందుబాటులో ఉండే డ్రగ్స్ ఇప్పుడు అందరికి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. దీనికి వ్యవస్థతో పాటు, ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సి ఉందన్నారు.యువతరం అనేక కారణాల వల్ల మాదక ద్రవ్యాల భారిన పడుతున్నారని, దాని వల్ల వారి కెరీర్ నాశనం అవుతుందని తెలుసుకోవాలన్నారు.డ్రగ్స్ తీసుకోకుండా నిగ్రహం పాటించాలని,ఒక్కసారి డ్రగ్స్ కు అలవాటు పడితే వ్యక్తిగతంగా,కుటుంబం, సమాజం పై ప్రభావితమవుతాయని అన్నారు.ఒక దశలో ఏకాకితనం ఆవహిస్తునదని అన్నారు.ఒక వేళ ఎవరైనా మాదక ద్రవ్యాల భారిన పడితే ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.తమ చుట్టు పక్కల ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా,డ్రగ్స్ తీసుకొమ్మని బలవంతపెట్టినా,అమ్మినా 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు.ఇప్పటికే నల్లగొండ జిల్లాలో 97 డ్రగ్స్ కేసులు నమోదయ్యాయని తెలిపారు.2047 స్వాతంత్ర్య భారత శతాబ్ది ఉత్సవాల నాటికి మన దేశం ప్రపంచంలోనే మూడవ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే ముందు డ్రగ్స్ తీసుకోవడం లాంటి అలవాట్లను యువత పక్కకు పెట్టాలని అన్నారు.ఇప్పటి జెన్ జి తరం డ్రగ్స్ ఫ్రీ తరంగా ఉండాలని ఆకాంక్షించారు.గత మే లో జరిగిన " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" లో భాగంగా మాదక ద్రవ్యాల వినియోగశీ వల్ల కలిగే నష్టాల పై పెద్ద ఎత్తున అవగాహన కల్పించామని గుర్తు చేశారు.ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఇలాంటి సామాజిక కార్యక్రమాన్ని చేపట్టి దాన్ని ముందుకు తీసుకుపోవడం అభినందనీయమని,అలాగే ఎన్ జికళాశాల ఎన్ ఎస్ ఎస్,ఎన్ సి సి విభాగాలను ఆయన అభినందించారు.అనంతరం మాదక ద్రవ్యాల నిరోధక పోస్టర్ ను ఆవిష్కరించారు.అదనపు పోలీస్ సూపరింటీండెంట్ రమేష్ విద్యార్థులచే "మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ" చేయించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సముద్రాల ఉపేందర్, బ్రహ్మకుమారి రాజయోగి ధనలక్ష్మి,జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ నగేష్, జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ ఆర్. మదన్ మోహన్,శ్రీధర్,ప్రజాపిత బ్రహ్మకుమారీస్ కుమారి మోనిక, ఎన్ సి సి ఆఫీసర్ లెఫ్టినెంట్ సిహెచ్ సుధాకర్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్లు, వెంకట్ రెడ్డి,అనిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

పాల ద్వారానే శిశువుకు పౌష్టికాహారం, సంపూర్ణ ఆరోగ్యం

- సర్పంచ్ కోడావత్ మంగమ్మ

- వైభవంగా చిన్నారులకు అన్న ప్రాసన్నం

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

తల్లిపాలవల్ల శిశువుకు పౌష్టిక ఆహారంతో పాటు, సంపూర్ణ ఆరోగ్యం వస్తుందని, ప్రతి తల్లి పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ అన్నారు. మంగళవారం లింగాల మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లో తల్లులకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించి అన్న ప్రాసన్న కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ ద్వారా కిశోర బాలికలకు, గర్భిణీలకు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, జిపిఓ శివ, వార్డు సభ్యులు పల్లవి, దండగుల కళ్యాణి స్వామి, అంగన్వాడి ఉపాధ్యాయులు ఉమా, చెన్నమ్మ, తల్లులు, శిశువులు, అంగన్వాడి విద్యార్థులు పాల్గొన్నారు.

వంకేశ్వరం గ్రామంలో మినీ స్టేడియం నిర్మాణానికి వేగం

ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేసి, యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేలా మినీ స్టేడియం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను సూచించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం వంకేశ్వరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న మినీ స్టేడియం కోసం ప్రతిపాదించిన ప్రభుత్వ భూమిని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.పదరా మండలంలోని వంకేశ్వరం గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్254లో ఉన్న 3 ఎకరాల 4 గుంటల స్థలాన్ని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. స్థల విస్తీర్ణం, భూ స్వరూపం, రాకపోకల సౌకర్యం, భవిష్యత్ విస్తరణ అవకాశాలు, మినీ స్టేడియం నిర్మాణానికి అనుకూలత వంటి అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ మాట్లాడుతూ..., రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి గ్రామీణ యువకుడు తన ప్రతిభను ప్రదర్శించుకునేందుకు నాణ్యమైన క్రీడా వేదికలు అందుబాటులో ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామ స్థాయి నుంచే క్రీడలను ప్రోత్సహించడం ద్వారా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు తయారవుతారని, వంకేశ్వరం గ్రామంలో ప్రతిపాదిత మినీ స్టేడియం నిర్మాణం పూర్తయిన తర్వాత పదర మండలంతో పాటు పరిసర గ్రామాల యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని కలెక్టర్ తెలిపారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతకు శిక్షణ, సాధన, పోటీల నిర్వహణకు అవసరమైన వేదికగా ఈ మినీ స్టేడియం నిలుస్తుందని చెప్పారు. గ్రామీణ యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఇటువంటి క్రీడా మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, స్టేడియం నిర్మాణానికి సంబంధించిన భూ రికార్డులు, సర్వే ప్రక్రియ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా ప్రతిపాదనలు తదితర అంశాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన అన్ని ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులను ముందుకు తీసుకెళ్లాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులో ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే విధంగా ఉండాలని, ముఖ్యంగా యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని క్రీడా మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ప్రతిపాదిత స్థలాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారుల నుంచి పూర్తి వివరాలు తెలుసుకుని, అవసరమైన నివేదికలను తక్షణమే సిద్ధం చేసి సమర్పించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి రేవంత్ చంద్ర, ఎంపీడీవో సుధాకర్, వంకేశ్వరం గ్రామ సర్పంచ్ మౌనిక, పంచాయతీ కార్యదర్శి రమ్య, సర్వేయర్ విజయనిర్మల, ఎస్ఐతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి అర్హులను పారదర్శకంగా గుర్తించాలి

వార్డుల వారీగా జాబితా సిద్ధం చేయాలి

క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వే నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 4

: డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ కోసం లబ్ధిదారుల ఎంపికను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని సూచించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జమ్మికుంట, హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్లతో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, అర్హులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఒక్కో దరఖాస్తును కనీసం రెండుసార్లు పరిశీలించి, అర్హత ప్రమాణాల ప్రకారమే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. సరైన కారణం లేకుండా ఏ ఒక్క దరఖాస్తును తిరస్కరించవద్దని సూచించారు. ప్రతి వార్డులో క్షేత్రస్థాయికి వెళ్లి దరఖాస్తుదారుల వివరాలను ప్రత్యక్షంగా పరిశీలించి, పారదర్శకంగా అర్హుల జాబితాను సిద్ధం చేయాలని, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీ ప్రక్రియను నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి మాట్లాడుతూ, తమ మున్సిపాలిటీ పరిధిలో అర్హుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్ మాట్లాడుతూ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, కార్పొరేషన్ పరిధిలో లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని, మిగిలిన ఇళ్లకు సంబంధించిన దరఖాస్తులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బురద మయంగా మారిన జి. సి. సి. ఆవరణ

- తీవ్ర ఇబ్బందులు పడుతున్న హమాలీ కూలీలు...

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 04, పినపాక ప్రతినిధి.

అశ్వపురం మండల కేంద్రంలోని పౌర సరఫరాల గోదాము వద్ద వర్షపు నీరు నిలిచిపోవడం, బియ్యం నిల్వలు తడిసిపోవడం మరియు హమాలీ/కూలీలు ఎదుర్కొంటున్న తీవ్ర ఇబ్బందులపై తక్షణ చర్యలు చేపట్టాలని,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాలమహానాడు తరఫున మరియు అశ్వపురం మండల ప్రజలు, కార్మికుల ప్రయోజనాల దృష్ట్యా ఈ క్రింది ముఖ్యమైన సమస్యను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.అశ్వపురం మండల కేంద్రంలోని పౌర సరఫరాల గోదాము (స్టోర్) ముందు ఇటీవల రహదారిని ఎత్తుగా పునర్నిర్మించడం జరిగింది. రహదారి ఎత్తు పెరగడం వల్ల గోదాము మరియు దాని ప్రాంగణం రోడ్డు కంటే చాలా పల్లంలోకి వెళ్ళిపోయాయి. దీని ఫలితంగా చిన్నపాటి వర్షం కురిసినా చుట్టుపక్కల నీరంతా ప్రవహించి నేరుగా గోదాము ప్రాంగణంలో నిలిచిపోతోంది.

గోదాము వద్ద ఎదురవుతున్న తీవ్రమైన సమస్యలు...

నిలిచిన వర్షపు నీటి వల్ల ప్రాంతమంతా మోకాళ్ల లోతు బురదగా మారింది. లారీలలో బియ్యం బస్తాలు ఎక్కించే, దించే హమాలీ కార్మికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. బురదలో జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నారు.

ప్రభుత్వ ధాన్యం నష్టం

వర్షపు నీరు గోదాము లోపలికి చేరుతుండటంతో నిల్వ ఉంచిన ఉచిత/ప్రజా పంపిణీ బియ్యం బస్తాలు నానిపోతున్నాయి. దీనివల్ల భారీ స్థాయిలో ప్రభుత్వ ఆస్తి నష్టపోవడమే కాకుండా బియ్యం కుళ్ళిపోయే పరిస్థితి ఏర్పడింది. రేషన్ బియ్యం కోసం వచ్చే నిరుపేద ప్రజలు మరియు డీలర్లు ఈ బురద, నిలిచిన నీటి గుండా వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున, గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ గారు ఈ విషయంపై తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులను ఆదేశించిగోదాము ప్రాంగణంలోకి నీరు రాకుండా రోడ్డు వారగా మట్టి నింపి ఎత్తు చేయడం లేదా నీరు సఫీగా పోయేలా డ్రైనేజీ/కాలువ వ్యవస్థను ఏర్పాటు చేయడం,ప్రాంగణంలో కాంక్రీట్ రోడ్డు సిమెంట్ ఫ్లోరింగ్ పనులు చేపట్టి, కార్మికులకు సురక్షితమైన పని వాతావరణం కల్పించాలని మాలమహానాడు తరఫున

కోరుతున్నాము.ప్రజా శ్రేయస్సును, పేదల బియ్యాన్ని మరియు కూలీల ప్రయోజనాలను కాపాడటానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము.

చలో ఎర్రగుంట ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం: డా. మద్దిశెట్టి సామేలు

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్, ఆగస్టు 4:

నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సిపి) ఎన్డీఏ మహాకూటమి (ఎన్ వై సి) ఆధ్వర్యంలో ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అన్నపురెడ్డిపల్లి మండలం, ఎర్రగుంటలోని మణికంఠ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించాలని పార్టీ కార్యకర్తలకు నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సా రాష్ట్రాల ఇంచార్జ్ డా. మద్దిశెట్టి సామేలు పిలుపునిచ్చారు. ఈ మేరకు సత్తుపల్లిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆదివాసీల హక్కుల పరిరక్షణ, వారి అభివృద్ధి, రాజ్యాంగబద్ధమైన హక్కుల సాధన కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని, ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు, ఆదివాసీ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో వరంగల్, మహబూబాబాద్, జనగామ, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు చెందిన జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జీలు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పొనక రామదాసు, ఊకే ఎంకన్న, పుట్టబంతి హరిబాబు, ఈదుల రవి, దనసరి సారమ్మ, బానోతు శీను నాయక్, కొట్టే కృష్ణ, కిన్నెర రామకృష్ణ, సయ్యద్ ఖ్రుద్దీన్ ఖాద్రీ, పలగాని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు నెలలుగా జీతాలు చెల్లించని సింగరేణి రైల్వే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి

- FTU ఆధ్వర్యంలో GM Civil ధనసరి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం...

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 04, పినపాక ప్రతినిధి.

మణుగూరు: రెండు నెలలుగా జీతాలు చెల్లించని మణుగూరు ఏరియా సింగరేణి రైల్వే కాంట్రాక్టర్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ xఖీఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో మంగళవారం +వీ జఱజఱశ్రీ శ్రీ ధనసరి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా xఖీఖ నాయకులు మాట్లాడుతూ, సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో 27 మంది సివిల్ రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు గత 2 సంవత్సరాలుగా గోదావరిఖనికి చెందిన సింగరేణి రైల్వే కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నారని తెలిపారు.పై టెండర్ కాలపరిమితి జూన్-2026 తో ముగిసింది. అయితే కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించవలసిన జూన్-2026 నెల వేతనాలు ఇప్పటివరకు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి నుండి సదరు కాంట్రాక్టర్ ఏదో ఒక సాకు చెబుతూ ఇదే పద్ధతిని అవలంబిస్తున్నారని ఆరోపించారు.ఈ విషయమై సంబంధిత కాంట్రాక్ట్ కార్మికుల అభ్యర్థన మేరకు స్పందించిన మణుగూరు ఏరియా+వీ జఱజఱశ్రీ సదరు కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి చెప్పినప్పటికీ, కాంట్రాక్టర్ నుండి ఎటువంటి స్పందన లేదని వాపోయారు.గత నెల రోజులుగా వేతనాలు లేక కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. నిత్యావసర వస్తువులు, ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించలేని పరిస్థితి నెలకొందని తెలిపారు.-డిమాండ్.. సింగరేణి యాజమాన్యం సత్వరమే జోక్యం చేసుకుని, కాంట్రాక్టర్ ద్వారా గాని లేదా కంపెనీ నిబంధనల ప్రకారం వేతన భద్రత క్రింద గాని జూన్-2026 నెల వేతనాలను యాజమాన్యమే నేరుగా కాంట్రాక్ట్ కార్మికుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్ర కార్మిక శాఖ అధికారులు రాజూ జవత్‌ఖీశ్రీ, కొత్తగూడెం వారు కూడా స్పందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో xఖీఖ రాష్ట్ర నాయకులు ణ. బ్రహ్మానందం, గౌని నాగేశ్వరావు, చీ. సంజీవ్‌లి తదితరులు పాల్గొన్నారు. --xఖీఖ అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్..

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన కేపీఎస్ విద్యార్థులు

కోరుట్ల, నేషనలిస్ట్ వాయిస్

శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో జి అనియా అండర్ 10 జీ,రివాన్ అండర్ 8, 60 మీటర్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ప్రకటన లొ తెలియజేశారు వీరు ఈ నెల 7, 8 తేదీ లలో హనుమకొండలోని జెఎన్ఎస్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలొ పాల్గొంటారని తెలిపారు, వీరిని కోరుట్ల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ మరియు అధ్యాపక బృందం అభినందించారు...

చండూరును వ్యసన రహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: చండూర్ వాలా టీమ్

నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం ఆగస్టు 4

"మన చండూరు మనం మార్చుకుందాం" అనే నినాదంతో సామాజిక కార్యకర్తలు (చండూర్ వాలా టీమ్) ఆధ్వర్యంలో మంగళవారం నల్గొండ జిల్లా చండూరు పట్టణంలో వ్యసనాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాలు,మద్యం, ధూమపానం,గుట్కా,డ్రంక్ అండ్ డ్రైవ్,ప్రమాదకర బైక్ స్టంట్లకు దూరంగా ఉండాలని ప్రజలకు చైతన్యం కల్పిస్తూ విద్యార్థులు,యువతతో కలిసి పట్టణ ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి చండూర్ మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం,చండూర్ ఎస్సై జె. శివకుమార్,జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. (చండూర్ వాలా టీమ్)కు చెందిన సుమారు 50 మంది సభ్యులు సమిష్టిగా కృషి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ర్యాలీకి విద్యార్థులు, యువతతో పాటు పట్టణ ప్రజలో మంచి స్పందన వచ్చిందని నిర్వాహకులు వెల్లడించారు.ఈ సందర్భంగా చండూర్ వాలా టీమ్ సభ్యులు మాట్లాడుతూ,"మన చండూరుమనం మార్చుకుందాం" అనే సంకల్పంతో భవిష్యత్తులో కూడా సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు."మనమంతా కలిసి మార్పు తీసుకురాగలం మాదకద్రవ్యాలకు స్వస్తి చెప్పండి,జీవితాన్ని ఎంచుకోండి,మంచి భవిష్యత్తును నిర్మించుకోండి."అనే సందేశంతో నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీ చండూర్ పట్టణ ప్రజల్లో వ్యసనాలపై చైతన్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని పలువురు అభిప్రాయపడ్డారు.

మా బీఆర్ఎస్ నాయకుల జోలికి వస్తే ఊరుకొనే ప్రసక్తి లేదు

- బీఆర్ఎస్ పార్టీ టౌన్ నాయకులు సురేష్

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 4

ఖమ్మం : గోపాలపురం లో బీఆర్ఎస్ పార్టీ టౌన్ నాయకులు సురేష్ మీడియా సమావేశంలో మాట్లాడారు . కేటీఆర్ , పువ్వడా, తాతా మధు , నామా నాగేశ్వరరావు గురుంచి ఒక వ్యక్తి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడు . అతను ఏ పార్టీలో ఉన్నాడు అతనికి తెలియదు . అజయ్ కుమార్ అనే స్థాయి అతనికి ఉందా ? వార్డ్ మెంబర్గా పోటీ చేస్తే 10 ఓట్లు కూడా రావు . జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిన అజయ్ కుమార్ గురించి మాట్లాడుతూ నాలుగు కోస్తా అంటున్నాడు . వాడి స్థాయి ఏంది వాడి బతుకేంది . పూణే నుంచి క్రెడిట్ కార్డులు తీసుకు వచ్చిన బతుకుతున్న చరిత్ర అతనిది . మరొకసారి అజయ్ కుమార్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి . నీ బతుకు అజయ్ కుమార్ ను విమర్శించే స్థాయి నీదా ? ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ లోకి పోయే వాడివి నువ్వు నీ స్థాయికి తగ్గట్టు మాట్లాడు . పరిధి దాటితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం . నీ చరిత్ర అంతా తెలుసు... బిడ్డ బజార్లో కూడా తిరగవు జాగ్రత్త నోరు అదుపులో పెట్టుకుంటే మంచిదిలిబీ ఆర్ ఎస్ టౌన్ బీ సి నాయకులు వీరేందర్ గౌడ్ .మాట్లాడుతూ పువ్వడా పై ఒక వ్యక్తి అనుచిత వ్యాఖ్యలు చేశాడు . 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన పువ్వాడ కుటుంబం పై ఇటువంటి వ్యాఖ్యలు చేయటం తీవ్రంగా ఖండిస్తున్నాం . ఏ పార్టీలో ఉంటే ఆ గొడుగు పట్టే అతను ఏ పదవి ఉందని మా నాయకులపై ఆరోపణలు చేస్తున్నాడు . మరొకసారి బీఆర్ఎస్ పార్టీ నాయకులపై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే రోడ్లమీద కూడా తిరిగే పరిస్థితి ఉండదు . ఆంధ్ర నుంచి వచ్చిన వ్యక్తి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి . నీ స్థాయి ఏంది, నీ హోదా ఏందీ గుర్తుపెట్టుకుని మాట్లాడు . మరొకసారి రిపీట్ అవుతే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం . ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటే దాని గురించి మాట్లాడిన అజయ్ పై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తావా ? పువ్వడా కుటుంబం ప్రజాసేవకే అంకితం . నీ చరిత్ర ఏందిరా నువ్వు ఎక్కడ నుంచి వచ్చావు . ఎక్కడికి వస్తే నాలుక కొస్తావో చెప్పు అక్కడికి వస్తాం . నీలాంటి బడ్డ వల్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న పేరు కూడా పోతుంది . బీఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించే స్థాయి నీది కాదని హెచ్చరిస్తున్నాం . మరొకసారి రిపీట్ అవుతే తీవ్ర పరిణామాలు ఉంటాయి బోడిపూడి రాజా... జాగ్రత్త .ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీ ఆర్ ఎస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులు వాంకుడోత్ సురేష్ నాయక్ , బీ ఆర్ ఎస్ పార్టీ నగర నాయకులు కందాల వీరేందర్ గౌడ్ , వడ్రనపు శ్రీనివాస్, పమ్మి రమేష్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు , షేక్ పాషా , పరిమళ ప్రవీణ్ , గండమాల సందీప్ తదితరులు పాల్గొన్నారు .

పబ్బతి ఆంజనేయస్వామి ఆలయాన్ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని పదర మండలం మద్దిమడుగు గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్‌కు ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య పూర్ణకుంభంతో, వేదమంత్రోచ్చారణల మధ్య సాంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, యువత విద్య, ఉపాధి రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా మరింత పురోగతి సాధించాలని స్వామివారిని జిల్లా కలెక్టర్ ప్రార్థించారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వీరయ్య, శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయ చరిత్ర, ఆధ్యాత్మిక విశిష్టత, ఆలయ పురాతన వైభవం, భక్తుల విశ్వాసం, నిత్య పూజా కార్యక్రమాలు, వార్షిక ఉత్సవాల ప్రాముఖ్యత గురించి జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ దేవాలయం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులను ఆకర్షిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమని, స్వామివారి దర్శనంతో భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని విశ్వసిస్తారని తెలిపారు.వేద పండితులు వేదాశీర్వచనాలతో జిల్లా కలెక్టర్‌ను ఆశీర్వదించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పాల్గొని ఆలయ విశిష్టతను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలు, పరిశుభ్రత, మౌలిక వసతులపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. ఆలయాన్ని సందర్శించే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆలయ ప్రాంగణంలో కలెక్టర్ మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర,

ఎంపీడీవో సుధాకర్, స్థానిక ఎస్సై, వివిధ శాఖల అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సమన్వయంతో ఘనంగా నిర్వహించాలి - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

ఈ నెల 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జాతీయ భావం ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు.మంగళవారం నాగర్‌కర్నూలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్,అదనపు కలెక్టర్లు చెన్నయ్య, దేవ సహాయం,అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆఆ ఆగస్టు 15న జరిగే వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖల తరఫున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, పుర ప్రముఖులు, అతిథులకు ఆహ్వాన పత్రాలు అందజేయాలని, జిల్లా ప్రగతిపై రూపొందించే సందేశం సీపీఓ, రూపొందించాలని ఆదేశించారు.సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలని, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాలో ఎలాంటి

అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.అలాగే అగ్నిమాపక యంత్రాలను సిద్ధంగా ఉంచడం, తాగునీరు, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించడం, వేదిక అలంకరణ, పూలమొక్కల ఏర్పాటు, తివాచీలు, బ్యారికేడ్లను పటిష్టంగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీసు బందోబస్తు, గౌరవ వందనం, పోలీసు బ్యాండ్ తదితర ఏర్పాట్లను ఎలాంటి లోపాలకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం, పౌర సరఫరాల, పంచాయతీరాజ్, తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తల్లి పాలలోనే పూర్తి పోషకాలు

డెలివరీ అయిన గంటలో తల్లి వద్దకు బిడ్డను చేర్చాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రి లో ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు

బాలింతలకు పండ్ల పంపిణీ

నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి

ఆగస్టు 4

తల్లి పాలలోనే బిడ్డకు కావలసిన అన్ని పోషకాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.ప్రపంచ తల్లి పాల వారోత్సవాలను ఆగస్టు 01 నుంచి 07 వ తేదీ వరకు కొనసాగుతుండగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బాలింతలకు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లి పాల ప్రాముఖ్యత, పాలు ఇచ్చే విధానం, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, పలు అనుమానాలు, అపోహలను వీడేలా నాటిక ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం పలువురు బాలింతలకు జిల్లా కలెక్టర్ పండ్లను పంపిణీ చేశారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బిడ్డ పుట్టిన తర్వాత తల్లి వద్దకు చేర్చాలని తెలిపారు. తల్లి పాలు ఇవ్వడంతో బాలింతకు అలాగే బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తుందని వివరించారు. డెలివరీ అయిన మొదటి గంటలోనే బిడ్డకు పాలు ఇవ్వాలని సూచించారు. మొదటి ఆరు నెలలు బిడ్డకు

తల్లి పాలే ఇవ్వాలని స్పష్టం చేశారు. పాలు పిల్లల ఎదుగుదల, బరువు పెరిగేందుకు ఉపయోగప డుతాయని తెలిపారు. దీంతో బాలింతలు కొన్ని రకాల క్యాన్సర్ల నుంచి రక్షణ పొందవచ్చని పేర్కొన్నారు. వైద్యుల సూచన మేరకు బాలింతలు ఆహారం తీసుకోవాలని తెలిపారు. బాలింతలు పోషకాహారం, డ్రై ఫ్రూట్, తినాలని సూచించారు. పుట్టిన బిడ్డకు పాలు ఎలా ఇవ్వాలో శిక్షణ ఇవ్వాలని వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. తల్లిపాల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. ఆశ వర్కర్లు తమ పరిధిలోని బాలింతలను కలిసి.. ఆరోగ్య సంరక్షణ, పోషకాహారం, పాలు ఇవ్వడం మందులు క్రమం తప్పకుండా తీసుకోవడంపై అవగాహన కల్పిస్తూ.. అందుబాటులో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ మహేష్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, వార్డు కౌన్సిలర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే టీయూడబ్ల్యూజే 143 ప్రధాన ధ్యేయం - జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా

వేములవాడ నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఖఒజె) 143 ప్రధాన లక్ష్యం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు వారి సంక్షేమమేనని జిల్లా అధ్యక్షుడు లాయక్ పాషా అన్నారు. అల్లం నారాయణ, సాగరన్న నాయకత్వంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని సభ్యులకు సభ్యత్వ రసీదులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.జర్నలిస్టులంతా ఐకమత్యంగా ఉండి తమ హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రుద్రంగి ప్రెస్ క్లబ్ బలోపేతానికి జిల్లా కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అలీ, రుద్రంగి ప్రెస్ క్లబ్ బాధ్యులు గసికంటి రాజు,కత్తి రాజు,గుగ్గిళ్ల తిరుపతి,తుమ్మనపెల్లి నరేందర్,పిసారి కిషన్, నెరేళ్ల శేఖర్, ఎల్లల నర్సారెడ్డి, లింగంపెల్లి గంగాధర్, దెగావత్ తిరుపతి, నంద్యాడపు శ్రీనివాస్, మండలోజి ఉదయ్, సుంచు అనిల్, తర్రె మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

- యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడడం మన అందరి బాధ్యత - జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

నాగర్‌కర్నూలు జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, గంజాయి వంటి మత్తు పంటల అక్రమ సాగు నియంత్రణ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవసరమైన చర్యలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం నాగర్‌కర్నూలు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, తో కలసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధ్యక్షతన జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (చీజూ=ణ) కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...., జిల్లాలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగంపై సంబంధిత శాఖలు నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. గంజాయి, వంటి మత్తు పంటల అక్రమ సాగు ఎక్కడైనా గుర్తించిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టాలని, అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల అక్రమ రవాణా కేసుల్లో సమాచార మార్పిడి, సమన్వయం మరింత బలోపేతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసు, విద్య, వైద్య, ఎక్సైజ్ తదితర శాఖలు పరస్పర సహకారంతో పనిచేయాలని సూచించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, సంబంధిత శాఖలు సమిష్టి బాధ్యతతో చర్యలు చేపట్టాలని, యువత, విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, ఆరోగ్యపరమైన దుష్పరిణామాలు, కుటుంబాలపై వాటి ప్రభావం, ఎన్‌డీపీఎస్ (చీజూా) చట్టం నిబంధనలు, చట్ట ప్రకారం విధించే కఠిన శిక్షలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.మత్తు పంటల సాగు ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు డ్రగ్స్ గుర్తింపునకు అవసరమైన పరికరాల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లాలోని డీ-అడిక్షన్ (వ్యసన విముక్తి) మరియు పునరావాస కేంద్రాల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ వ్యసన బాధితులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, సున్నితమైన ప్రదేశాలలో సమర్థవంతమైన నిఘాతో డ్రగ్స్ నిర్మూలనకు చ్యరలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో, కాలేజీల పై ప్రత్యేక నిఘాతో పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు సమిష్టిగా పనిచేయాలని, అక్రమ రవాణాపై నిరంతర నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ప్రభుత్వ యంత్రాంగంతో పాటు విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని, మాదకద్రవ్యాల నిర్మూలన ఒక శాఖ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని అన్ని వర్గాలు

సమిష్టిగా కృషి చేసినప్పుడే ఆశించిన ఫలితాలు సాధించగలమని, జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మాట్లాడుతూ....., జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని సంబంధిత శాఖలతో సమన్వయం పెంచుకుంటూ పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలు, వినియోగాన్ని పూర్తిస్థాయిలో అరికట్టేందుకు నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని, డ్రగ్స్ మాఫియాపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలకు చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు వెంటనే పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని,జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసు, ఎక్సైజ్, అటవీ, విద్య, వైద్య, వ్యవసాయ తదితర శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడం, యువతను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడడం, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగానే జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశంలో నిర్ణయించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని చర్యలు తీసుకుంటామనిజిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలిపారు. ఈ సమావేశంలో, అదనపు కలెక్టర్లు చెన్నయ్య దేవ సహాయం, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు,జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, జిల్లా డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, అన్ని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన - ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్

నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగష్ట్ 04.

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ సంస్థాన్ నారాయణపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ ఎంట్రీ బుక్‌తో పాటు వివిధ పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, నమోదు విధానం సక్రమంగా ఉందో లేదో తనిఖీ చేశారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రత,నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు మరియు స్టేషన్‌లోని మొత్తం వాతావరణాన్ని పరిశీలించారు.ఈ తనిఖీ సందర్భంగా స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ జగన్ ఎస్పీ వెంట ఉండి పోలీస్ స్టేషన్ పనితీరు, చేపడుతున్న కార్యక్రమాలు మరియు ప్రస్తుత పరిస్థితులపై వివరాలు అందించారు.పోలీస్ స్టేషన్‌లో క్రమశిక్షణ, రికార్డుల సమర్థవంతమైన నిర్వహణ,అప్రమత్తత, ప్రజా ఫిర్యాదులపై సత్వర స్పందన మరియు ప్రజలకు అనుకూలమైన పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు.ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణ కోసం సిబ్బంది అంకితభావంతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశించారు.



చిన్నకర్పముల గ్రామపంచాయతీలో అంబటిపల్లి వాగు బ్రిడ్జి నిర్మాణానికి హామీ

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

చిన్నకర్పముల గ్రామపంచాయతీ పరిధిలోని అంబటిపల్లి వాగు బ్రిడ్జి నిర్మించాలని గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి గారి వ్యక్తిగత కార్యదర్శి నిరంజన్ ని కలిసి తమ సమస్యను వినిపించారు.అనంతరంగ్రామ ప్రజల వినతిని సానుకూలంగా స్వీకరించిన నిరంజన్ అన్న ,బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుని, సంబంధిత అధికారులతో ఈఈ, డి ఈ, మాట్లాడి ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు తమ సమస్యపై వెంటనే స్పందించి భరోసా కల్పించిన నిరంజన్ అన్న కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ,ఈ కార్యక్రమంలో మైసమ్మ చైర్మన్ గ్రామ సర్పంచ్ యండి పర్వీన్ సలీమ్, మైసమ్మ కమిటీ సభ్యులు దీపక్ రెడ్డి, నర్సిమ్మ, కుర్మయ్య, వెంకటేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ విష్ణు ,వర్డ్ మెంబర్లు పాల్గొన్నారు

కాంగ్రెస్ సర్కార్‌కు 45 రోజుల డెడ్‌లైన్

- జాబ్ క్యాలెండర్ సాధించే వరకు విశ్రమించేది లేదు.
- డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి విమర్శల బాణం!
- ఖమ్మం ఆస్పత్రి సాక్షిగా రాజుకున్న నిరుద్యోగ జ్వాల.
- వేణు కుమార్ ఆత్మహత్యాయత్నంతో కదలిన బీజేపీ నేతలు!

ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్

ఆగస్టు 04.

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోందని, ఉద్యోగాలు రాక, నోటిఫికేషన్లు లేక యువత తీవ్ర మానసిక వేదనకు గురవుతోందని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గానికి చెందిన గడ్డం వేణు కుమార్ అనే నిరుద్యోగి నోటిఫికేషన్లు రాకపోవడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర విచారకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బాధితుడికి అండగా నిలుస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు ఖమ్మంలో నిరసన స్వరం వినిపించారు.

జాబ్ క్యాలెండర్ ఇచ్చే వరకు విశ్రమించేది లేదు.

డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి

తీవ్ర హెచ్చరిక.

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని, సరూర్‌నగర్ యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన ప్రతి మాటను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి గట్టిగా డిమాండ్ చేశారు. నోటిఫికేషన్లు రాకపోవడంతో తీవ్ర నిరాశ, నిరాశ్రయలకు గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గానికి చెందిన గడ్డం వేణు కుమార్ అనే యువకుడిని మంగళవారం బీజేపీ బృందం పరామర్శించింది. ఖమ్మంలోని ప్రశాంతి ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న వేణు కుమార్‌ను బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, రాష్ట్ర మెడికల్ సెల్ నాయకులతో కలిసి డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి సందర్శించి, అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో చర్చించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఏళ్ల తరబడి కష్టం.. లభించని గుర్తింపు!

ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి

మాట్లాడుతూ, వేణు కుమార్ ఎన్నో ఏళ్లుగా లైబ్రరీల్లో రాత్రింబవళ్లు కష్టపడి చదువుకుంటూ, సొంత డబ్బులు ఖర్చు చేసి కోచింగ్ తీసుకున్నాడని తెలిపారు. ఇంట్లో తల్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండటం, సొంత ఇల్లు కూడా లేకపోవడం, కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా మారడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. వేణు కుమార్ రాసిన సూసైడ్ నోట్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు చేరాలనేదే అతని ప్రధాన కోరిక అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వానికి 45 రోజుల గడువు విధిస్తున్నామని, ఆలోపు స్పష్టమైన కార్యాచరణతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకపోతే నిరుద్యోగ యువతను ఏకం చేసి, నిరాహార దీక్షలతో సహా బృహత్తర ప్రజాస్వామ్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమస్యలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, బతికి ఉండి పోరాడి హక్కులను సాధించుకోవాలని నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ, నిరుద్యోగుల సమరంలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, వేణు కుమార్ లాంటి వేలాది మంది యువకుల పోరాటానికి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, మేకల నాగేందర్, ఆర్.వి.ఎస్. యాదవ్, సాయిరాం, ప్రతాప్, అర్బన్ మండల అధ్యక్షులు వాకదాని రామకృష్ణతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రేషన్‌లో 16 సరుకులు ఇవ్వాలి.. లేకపోతే ఉద్యమమే!

కేంద్రరాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 10న 'జైల్ భరో'

వ్యకాసాసీఐటీయూతెలంగాణ రైతు సంఘాల హెచ్చరిక

జనగామ జిల్లా, ఆగస్టు 4 (నేషనలిస్ట్ వాయిస్):

తెల్ల రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు 16 రకాల నిత్యావసర సరుకులను రేషన్ దుకాణాల ద్వారా అందించాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (వ్యకాసా), సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాలను డిమాండ్ చేశాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని హెచ్చరించాయి. పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన సంయుక్త సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సింగారపు రమేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుక్య చందు నాయక్ మాట్లాడారు. బచ్చు శ్రీలత, కాకర్ల బాబు, పెండ్లి భాస్కర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. వక్తలు మాట్లాడుతూ తెలంగాణలో లక్షలాది పేద కుటుంబాలు రేషన్ వ్యవస్థపై ఆధారపడుతున్నప్పటికీ బియ్యం తప్ప ఇతర నిత్యావసర సరుకులు అందించడం లేదని విమర్శించారు. పప్పులు, వంటనూనె, చక్కెర, ఉప్పు తదితర 16 రకాల నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందించేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులకు ప్రాధాన్యం ఇవ్వడం దేశ రైతాంగ ప్రయోజనాలకు విఘాతమని, కార్మికులు దశాబ్దాల పోరాటంతో సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి లేబర్ కోడ్‌లను అమలు చేయడం కార్మిక హక్కులపై తీవ్రమైన దాడి అని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలు గ్రామీణ పేదల జీవనాధారాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోందని విమర్శించిన వారు, ప్రజా సమస్యల పరిష్కారం, ఉపాధి హామీ చట్ట పరిరక్షణ, లేబర్ కోడ్‌ల రద్దు, రైతుకార్మిక హక్కుల సాధన కోసం ఆగస్టు 10న నిర్వహించే జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వాలకు గట్టి హెచ్చరిక పంపాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిట్యాల సోమన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మాచర్ల సారయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సోమ సత్యం, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదార్‌తో పాటు మాసంపల్లి నాగయ్య, బెల్లి సంపత్, మూస్కు ఇంద్రారెడ్డి, ఏనుగతల వెంకన్న, చిట్యాల సంధ్యారాణి, అంబటి సోమయ్య, కుమార్, తోటరాజు, గడ్డి సమ్మయ్య, మల్బరాజు నరేష్, చెరుపెల్లి కొంరయ్య, వేల్పుల కొమురయ్య, నక్క రమేష్, కాకర్ల చిన్న సోమయ్య, ఎల్లయ్య, ఒగ్గుల సోమయ్య, ఒగ్గుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బీపీఎం కాలనీలో పర్యటించిన తుంగతుర్తి రవి

నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఆగస్టు 04

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ 9వ డివిజన్ మేడిపల్లి పరిధిలోని బీపీఎం కాలనీలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మంగళవారం నాడు మున్సిపల్ ఏ ఈ సాయి కిరణ్ ,కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి, ముదిగొండ రమేష్, వెంకటేష్ గౌడ్ మరియు కాలనీ వాసులతో కలిసి పర్యటించారు.కాలనీలోని రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఆయన, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తెలిపిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను కోరారు.అలాగే డివిజన్ లోని అన్ని కాలనీల వాసులకు మెరుగైన మౌలిక వసతులు అందించడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తుంగతుర్తి రవి తెలిపారు.

అంబేద్కర్ యువజన సంఘం స్వర్ణోత్సవాలకు సిద్ధం

మానకొండూరు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో వేడుకల నిర్వహణకు సన్నాహాలు

శంకరపట్నం, ఆగష్టు 04 (నేషనలిస్ట్ వాయిస్) :

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సంఘం మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవునూరి కిష్టయ్య తెలిపారు.సంఘం రాష్ట్ర స్వర్ణోత్సవ మహాసభల నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు నూతన కమిటీల ఏర్పాటు ప్రక్రియ కొనసాగుతోందన్నారు.కేశవపట్నం మండలంలో కూడా త్వరలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు దేవునూరి కిష్టయ్య తెలిపారు. సంఘం జాతీయ, రాష్ట్ర నాయకుల సూచనల మేరకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు ఆదేశాల మేరకు స్వర్ణోత్సవ కార్యక్రమాలకు రూపకల్పన చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ అడ్వకేట్ జేరిపోతుల మహేందర్, రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ఇన్‌చార్జి వంతడుపుల సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జలపతి, రాష్ట్ర కార్యదర్శి సాంబారి కొమురయ్య సూచనలతో కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా దేవునూరి కిష్టయ్య మాట్లాడుతూ.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు, రాజ్యాంగ విలువలు, సామాజిక సమానత్వం వంటి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు స్వర్ణోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దళిత వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

తెలంగాణ ఉద్యమకారుడు పార్నంది నర్సింగ్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతులమీదుగా నర్సింగ్ రావు కి ఆర్థిక సహాయం

నేషనలిస్ట్ వాయిస్ మేడిపల్లి ఆగస్టు 04

చిలకనగర్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు పార్నంది నర్సింగ్ రావు ఎల్బీ నగర్‌లోని అగస్త్య హాస్పిటల్‌లో హ్యాండ్ సర్జరీ చేయించుకున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి హాస్పిటల్ కు వెళ్ళి పరామర్శించారు.ఈ సందర్భంగా చిలకనగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా నర్సింగ్ రావు కి ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా, చికిత్సకు అయ్యే ఆసుపత్రి బిల్లులో కూడా వీలైనంత మేర తగ్గింపు కల్పించేలా హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఎల్లప్పుడూ పార్టీ కార్యకర్తలకు ఉద్యమకారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు.పల్లె నర్సింగరావు ఈరేల్లి రవీందర్ రెడ్డి.చేర్యాల శ్రీనివాస్ శనిగరం తిరుమలేష్ గడ్డం పాపిరెడ్డి ఫోటోల రాజు తదితరులు పాల్గొన్నారు.

బూట్లు పంపిణీ

కృష్ణ నేషనలిస్ట్ వాయిస్

మండల పరిధిలోని మురహరి దొడ్డి ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలులో భాగంగా పాఠశాలలోని ప్రతి విద్యార్థికి బూట్లను గ్రామ సర్పంచ్ నర్సమ్మ, నర్సప్ప , ప్రధానోపాధ్యాయులు వీరన్న చేతుల మీదుగా ఉచాతంగా బూట్లు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు, బూట్లు, యూనిఫారాలు ఉచితంగా విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు మౌలిక వసతులు కల్పిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఎం. పార్వతి, గ్రామ సర్పంచ్ కుమ్మరి నర్సమ్మ నర్సప్ప, ఉప సర్పంచ్ లక్ష్మప్ప, నాయకులు రాకేష్ ,పాఠశాల ఉపాధ్యాయులు అజయ్, ఆకాంక్ష లతో పాటు పలువురు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కృష్ణ నేషనలిస్ట్ వాయిస్ న్యూస్

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాల నేపథ్యంలో మండలంలోని కృష్ణ నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నవీద్ హెచ్చరించారు .ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎగువ ఉన్న ఆల్మట్టి, నారాయణ పూర్,ప్రాజెక్టుల ద్వారా దిగువ కృష్ణ నదికి నీటిని విడుదల చేయడంతో పాటు భీమ నది ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుండడం ద్వారా నది తీరా ప్రాంతాల ప్రజలు ఎవ్వరు కూడా నది వైపు వెళ్లకూడదని, పుట్టిల ద్వారా నదిలో ప్రయాణం చేసి ప్రమాదాల బారిన పడవద్దన్నారు. నది పక్కన పొలాల్లో ఉన్న విద్యుత్ మోటర్లను ఒద్దు బయటకు తెచ్చుకోవాలని, పశువుల కాపర్లు పశువులు, మేకలు, గొర్రెలలను , నది వైపు తీసుకువెళ్ళవదని, పలు సూచనలు సలహాలు ఎస్సై సూచించారు. ముఖ్యంగా యువతి యువకులు సరదా కోసం ఈత,సెల్ఫీలు, వీడియోలంటు నది వద్దకు వెళ్లవద్దన్ని ఎస్సై నవీద్ హెచ్చరించారు. ప్రజలకు ఎమైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే డయల్ 100 కు సంప్రదించి పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

తాడికల్ కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కీసర వెంకటేశ్ ఏకగ్రీవ ఎన్నిక

శంకరపట్నం, ఆగష్టు 04 (నేషనలిస్ట్ వాయిస్) :

మండలంలోని తాడికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామశాఖ అధ్యక్షుడిగా కీసర వెంకటేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.కీసర వెంకటేశ్ నాయకత్వంలో తాడికల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులు ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు కీసర వెంకటేశ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

గడ్డం వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి తెలంగాణ రాష్ట్ర లీడ్ క్యాప్ కు 12 12 వేల కోట్ల బడ్జెట్ను కేటాయించాలి

నేషనలిస్ట్ వాయిస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో ఆగష్ట్ 04.



తెలంగాణ ఎల్.ఐ.పి.సి. ను పునరుద్ధరించి డాక్టర్ ఆరెపల్లి రాజేందర్ ని చైర్మన్ గా నియమించి, డైరెక్టర్ నియామకమాలతో పాటు 12 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించుట. వికారాబాద్ పై విషయం పురస్కరించుకొని తమరికి తెలియజేయునది ఏమనగా డా.ఆరేపల్లి రాజేందర్ డిప్యూటీ.జనరల్ మేనేజర్ ఎన్టిపిసి.వి ఆర్ ఎస్. 2018 లో తీసుకొని నేషనల్ ఎస్సీ,ఎస్టీ ఫోరమ్ జాతీయ అధ్యక్షులుగా ఉన్నారు. 36 సంవత్సరాల పాటు సీనియర్ ఆఫీసర్ గా ఎన్ టి పి సి.లో స సెంట్రల్ గవర్నమెంట్ లో పనిచేస్తూ ఎస్సీ,ఎస్టీల సమస్యల పట్ల అనేక పోరాటాలతో పోరాడినారు. 2018 సం. లో స్వచ్ఛంద పదవి విరమణ తీసుకున్న తర్వాత గత ఏడు సంవత్సరాల నుంచి నిరంతరం తెలంగాణలో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ తెలంగాణ ఎన్జీవో,స్ చైర్మన్ గా,మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షులు గా, తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర లెదర్ ఆర్టిజన్స్ కో ఆపరేటివ్ సొసైటీ గౌరవ అధ్యక్షులుగా లిడ్ క్యాప్ లెదర్ ఇండస్ట్రీస్ పునఃప్రారంభం కొరకు రాష్ట్రవ్యాప్తంగా పోస్ట్ కార్డ్స్ఉద్యమం,మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చి ఇప్పడికప్పుడు చర్చించి పలు లెదర్ కంపెనీలతో ప్రభుత్వంతో మీటింగ్ లు నిర్వహించి మాస్టర్స్ ఆర్టీజన్స్ తో పలు కార్యక్రమాలు చేసిన గత ప్రభుత్వం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లి విన్నవించిన ఎలాంటి ఉపయోగం లేదు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత కూడా తెలంగాణ చర్మకారుల సంఘాల జేఏసీ చైర్మన్ గా మూడు సార్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి తెలంగాణలో 2 మెగా లెదర్ పార్కులు వెంటనే ప్రారంభించిచాలని రాష్ట్ర వ్యాప్తంగా దేశంలో వారిగా ప్రారంభించడానికి ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని కలిసి డా.ఆరేపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో మొదటిసారి 02 నవంబర్ 2024 నాడు రివ్యూ మీటింగ్ కి అప్పటి ప్రభుత్వ విప్ ప్రస్తుత సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా ఇండస్ట్రియల్ డైరెక్టర్ మన్సూర్ అధ్యక్షతన మీటింగ్ కూడా పెట్టడం జరిగింది.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ట్రైనింగ్ చేసిన మాస్టర్స్ కి,ఆర్టిజెన్స్ కి మాదిగ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని ముఖ్యమంత్రి కి వివరించారు.గత 8 సంవత్సరాల నుండి పూర్తి అవగాహనతో పోరాడుతున్న డా.ఆరేపల్లి రాజేందర్,కి తెలంగాణ ఎల్ ఐ పి సి,(లిడ్ క్యాప్) చైర్మన్ గా నియమిస్తే సామాజిక న్యాయం జరుగుతుందని ఒక సమర్థవంతమైన మాదిగ బిడ్డకు అవకాశం కల్పించి మాదిగ,మాదిగ

కాచాపూర్‌లో అక్రమ మట్టి తరలింపు.. ముగ్గురిపై కేసు

హిటాచీ, రెండు టిప్పర్లు స్వాధీనం.. అక్రమ తవ్వకాలపై పోలీసుల చర్య

శంకరపట్నం, ఆగష్టు 04 (నేషనలిస్ట్ వాయిస్)

: శంకరపట్నం మండలం కాచాపూర్ గ్రామ శివారులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ యంత్రాలతో మట్టి తవ్వి టిప్పర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిపై కేశవపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు.పోలీసుల తనిఖీల్లో హుజురాబాద్‌కు చెందిన సంపంగి మల్లయ్య, సంపంగి రమేష్, ఒద్యారం గ్రామానికి చెందిన సవనపల్లి వెంకటస్వామి ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండానే హిటాచీ యంత్రం సహాయంతో మట్టిని తవ్వించి టిప్పర్లలో తరలిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే అక్కడే ఉన్న ూ12 ఖణ 0519, ూ12 ఖణ 6245 నంబర్లకు చెందిన రెండు టిప్పర్లతో పాటు అక్రమ మట్టి రవాణాకు వినియోగిస్తున్న యంత్రాలను అదుపులోకి తీసుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై సంబంధిత నిందితులపై చట్టపరమైన నిబంధనల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కేశవపట్నం ఎస్ఐ తెలిపారు. అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగడమే కాకుండా పర్యావరణానికి కూడా తీవ్ర హాని జరుగుతుందని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా మట్టి, ఇసుక తదితర ఖనిజాలను తవ్వడం, రవాణా చేయడం చట్టవిరుద్ధమని, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా అక్రమ మట్టి తవ్వకాలు లేదా రవాణా జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని

మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు తుది దశకు

- బాహుబలి మోటార్ అమరికకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శ్రీకారం...

- రైతులకు శాశ్వత సాగునీటి భరోసా...

- చివరి ఎకరం వరకు నీరందించడమే లక్ష్యం...

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...

(నేషనలిస్ట్ వాయిస్) ఆగస్టు 04,పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని సీతారామపురం వద్ద నిర్మితమవుతున్న మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులు తుది దశకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ప్రాజెక్టులో అత్యంత కీలకమైన బాహుబలి మోటార్ అమరిక పనులను పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు మంగళవారం వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తయిన అనంతరం ఈ ప్రాంత రైతుల సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు అభివృద్ధి ద్వారానే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందించి అశ్వాపురం మండలాన్ని సస్యశ్యామలం చేస్తామని, రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.రాజీవ్ సాగర్ ప్రాజెక్టు ప్రారంభ సమయంలో ఎమ్మెల్యేగా ఉండడం, నేడు మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పూర్తి దశకు చేరుకున్న సందర్భంలో కూడా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.లెఫ్ట్ కెనాల్ ద్వారా ఆరు గ్రామపంచాయతీల పరిధిలోని సుమారు 12 వేలకుపైగా ఎకరాలకు, రైట్ కెనాల్ ద్వారా 10 చెరువులను నింపి దాదాపు 30 వేల ఎకరాలకు చివరి ఎకరం వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ టి. వెంకటేశ్వరరావు, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కె. శ్రీనివాస్, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఎంఈఐఎల్ సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, గాదె కేశవరెడ్డి, ఆవుల రవి, వేములపల్లి రమేష్, ఉసా అనిల్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భూరెడ్డి వెంకటరెడ్డి, తుక్కాని మధు, గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు మరియు అధికారులు పాల్గొన్నారు.

వంకాయగూడెంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య సూచనలు పోషకాహారంపై అవగాహన

శంకరపట్నం, ఆగస్టు 4 (ప్రజాసాక్షి):

శంకరపట్నం మండలంలోని వంకాయగూడెం అంగన్వాడి కేంద్రంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వెన్నం మల్లేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తల్లిపాల విశిష్టత, నవజాత శిశువుల ఎదుగుదలలో వాటి పాత్ర, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించడం వల్ల కలిగే ప్రయోజనాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు.గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన సమతుల్య పోషకాహారం, రక్తహీనత నివారణ, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అంగన్వాడి సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది వివరించారు. ఆరోగ్యవంతమైన తల్లిఆరోగ్యవంతమైన శిశువే కుటుంబానికి బలమని, ప్రతి తల్లి శిశువుకు తల్లిపాలు అందించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరసయ్య, ప్రాథమిక పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం స్వరూప, ఉపసర్పంచ్ గుర్రం రేణుక, వార్డు సభ్యులు అలువాల లలిత, పొన్నం అంజలి, బుర్ర చంద్రమౌళి గౌడ్, అంగన్వాడి టీచర్ వెన్నం పద్మ, ఆశ కార్యకర్త చలిగంటి లక్ష్మి, గ్రామ పెద్ద రైతు కొమురయ్య, మహిళా సంఘాల సభ్యులు గుండా సంధ్యారాణి, నాంపల్లి రజిత, రౌత్ మణెమ్మ, రౌత్ తార, గర్భిణులు, బాలింతలు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

మునుగోడు నియోజకవర్గ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి చర్యలు వేగవంతం

వారం రోజుల్లో సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

హైదరాబాద్/చండూరు ఆగస్టు 4:

మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంగళవారం సచివాలయంలో సమావేశమయ్యారు. నియోజకవర్గంలోని సబ్‌సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు (సీహెచ్‌సీలు), ఏరియా ఆసుపత్రుల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య సిబ్బంది, ఆధునిక వైద్య పరికరాలు, నిధుల కేటాయింపు తదితర అంశాలపై మంత్రి, ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలో మునుగోడు, నాంపల్లి పీహెచ్‌సీలను ఆధునీకరించి 30 పడకల ఆసుపత్రులుగా అభివృద్ధి చేయడం, మర్రిగూడ సీహెచ్‌సీని 30 పడకల నుంచి 50 పడకలకు విస్తరించడం, చండూరులో 100 పడకల ఏరియా ఆసుపత్రి మంజూరు చేసి నిర్మాణం చేపట్టడం, గట్టుప్పల్ పీహెచ్‌సీకి అవసరమైన సిబ్బంది, వైద్య పరికరాలు అందించడం వంటి ప్రతిపాదనలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.జాతీయ రహదారి-65పై తరచూ జరిగే రోడ్డు ప్రమాదాల నేపథ్యంలో గోల్డెన్ అవర్‌లో అత్యవసర వైద్యం అందించేందుకు చౌటుప్పల్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని, అలాగే అక్కడి 100 పడకల ఏరియా ఆసుపత్రిని ఆధునీకరించి అవసరమైన సాంకేతిక పరికరాలతో అభివృద్ధి చేయాలని కోరారు. అదనంగా మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న సబ్‌సెంటర్లు, పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రుల నిర్మాణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో వాటి బడ్జెట్‌ను పెంచాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర రాజనర్సింహ,మునుగోడు నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. వారం రోజుల్లో సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. చౌటుప్పల్ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి,సెప్టెంబర్‌లో ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు.అలాగే చౌటుప్పల్‌లో ట్రామా కేర్ సెంటర్, మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని, నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులను దశలవారీగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ వాణి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్, నల్గొండ జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ రాహుల్, డీసీహెచ్ మాతృ నాయక్, యాదాద్రి భువనగిరి జిల్లా డీఎంహెచ్‌వో మనోహర్, డీసీహెచ్ సూర్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

దేశ భవిష్యత్తును యువతే నిర్ణయించాలి

- విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యమాల్లోకి రావాలి

- ఏఐవైఎఫ్ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఏఐవైఎఫ్ నాయకులు

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

యువత రాజకీయాల్లోకి రావాలి... దేశ భవిష్యత్తును యువతే నిర్ణయించాలని, కేంద్ర యువజన వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఉద్యమాల్లోకి రావాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పోలోజు రంజిత్ ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 8,9,10 తేదీల్లో యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లో నిర్వహిస్తున్న ూ×ఖీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభల పోస్టర్ ను కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులులి లిపోలోజు రంజిత్, బ్రాహ్మణ పెల్లి యుగంధర్లి. మాట్లాడుతూ భారతదేశంలో అత్యధిక జనాభా యువతదే అయినప్పటికీ, కేంద్ర ప్రభుత్వ విధానాలు యువతకు ఉపాధి, విద్య, భద్రత కల్పించే దిశగా కాకుండా ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్, ప్రభుత్వ రంగ సంస్థల బలహీనీకరణ వైపు సాగుతున్నాయని విమర్శించారు. జాతీయ యువజన విధానం పేరుతో ప్రకటనలు చేస్తున్నా, యువతకు శాశ్వత ఉద్యోగాలు, నాణ్యమైన ప్రభుత్వ విద్య, అందుబాటు వైద్యం, నైపుణ్యాభివృద్ధి, ప్రజాస్వామ్య భాగస్వామ్యం వంటి అంశాలపై స్పష్టమైన హామీలు అమలు కావడం లేదన్నారు. దేశ నిర్మాణంలో యువతను భాగస్వాములను చేయకుండా, ఎన్నికల సమయంలో మాత్రమే యువతను గుర్తు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. యువత రాజకీయాలకు దూరంగా ఉంటే ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం రాదన్నారు. పాలకులను ప్రశ్నించడం, ప్రజా సమస్యలపై పోరాడడం, రాజ్యాంగ విలువలు, లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం పరిరక్షణలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ హక్కు, విద్య హక్కు, వైద్య హక్కు, కార్మిక హక్కులు, మహిళల భద్రత, రైతుల సంక్షేమం, శాస్త్రీయ దృక్పథం వంటి అంశాలపై ఉద్యమాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.

సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే ూ×ఖీ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలు యువతకు కొత్త దిశానిర్దేశం చేసే చారిత్రాత్మక వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ మహాసభల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యువజన విధానాలు, నిరుద్యోగం, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, విద్యా, వైద్య రంగాల పరిరక్షణ, ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం, శాంతి, శాస్త్రీయ సోషలిజం వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరిపి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో మహాసభల్లో పాల్గొని వాటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబోజుల సంతోష చారి, కోశాధికారి పెనమల్ల ఉదయ భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుపాకల సందీప్ ఎండి జహంగీర్, అందే శంకర్, బోయిని విష్ణు తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ సేవలు అభినందనీయం

- సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్

సుల్తానాబాద్, ఆగస్టు-04 నేషనలిస్ట్ వాయిస్

సుల్తానాబాద్ మండలం ఐతరాజ్‌పల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం రెండు లో మంగళవారం అన్నప్రాసన, అక్షరాభ్యాసం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులకు బాలామృతం, కోడిగుడ్లు పంపిణీ చేయడంతో పాటు చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ దీకొండ భూమేష్ కుమార్ హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. చిన్నారుల విద్యాభివృద్ధితో పాటు వారి తల్లుల ఆరోగ్య పరిరక్షణకు అందిస్తున్న పౌష్టికాహార సేవలు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దాసరి మధుసూదన్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ మాధవి, శ్రీలత, ఆయా రజిత, సీఏ రజిత తో పాటు గ్రామస్తులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ..

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు...

నర్సంపేట ఆగష్టు04, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి

వరంగల్ జిల్లా దుగ్గొండి,మండలం లో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా దుగ్గొండి మండలం మైసంపల్లి అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ జయరాణి మాట్లాడుతూ, శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరమని తెలిపారు. తొలి గంటలో వచ్చే ముర్రుపాలు శిశువుకు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. జననం నుంచి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని తల్లులకు సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వేముల ఇంద్రదేవ్, ఉపసర్పంచ్ ఆనంద్ హాజరై తల్లిపాల ప్రాముఖ్యతపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి, విజయలత, ఉపాధ్యాయులు సాంబయ్య, వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు సుందరి, ఇందిరా, రాజేశ్వరి, భాగ్య, ఆయా సవితతో పాటు అంగన్వాడీ చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

కేశవపట్నం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక..

నాయకులు, కార్యకర్తల హర్షం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న నూతన అధ్యక్షుడు

శంకరపట్నం, ఆగష్టు 04 (నేషనలిస్ట్ వాయిస్) :

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జరిగిన సమావేశంలో ఆయన పేరును ప్రతిపాదించగా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఆయన ఎన్నిక ఖరారైంది. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గుర్రం శ్రీనివాస్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా అభినందనలు తెలిపారు. మిఠాయిలు పంచుకుని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన సమర్థవంతంగా పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పార్టీ వేదికగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, యువత భాగస్వామ్యం, రైతులు, మహిళలు, నిరుద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా గుర్రం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గ్రామశాఖ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి, సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రతి కార్యకర్తను కలుపుకొని ముందుకు సాగుతానని, గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.గ్రామస్థాయిలో పార్టీని మరింత చైతన్యవంతం చేసేందుకు బూత్ కమిటీలను బలోపేతం చేయడం, యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగ స్వాములను చేయడం, ప్రతి వార్డులో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం వంటి అంశాలపై ప్రత్యేక కార్యాచరణ

రూపొందిం చనున్నట్లు నాయకులు తెలిపారు. నూతన అధ్యక్షుడి ఎన్నికతో కేశవపట్నంలో కాంగ్రెస్ పార్టీకి మరింత ఊపు వస్తుందని, రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గుర్రం శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం ఆగస్టు 4

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించి రోగులకు అందుతున్న సేవల గురించి తెలుసుకొని ఆసుపత్రిలో డాక్టర్లు అందుబాటులో ఉంటలేరని ప్రతిరోజు నలుగురు డాక్టర్లు ఉండాలి కానీ ఒక్క డాక్టర్ మాత్రమే విధుల్లో ఉండడం జరిగింది ఉదయం ఓపీ సమయంలో మాత్రమే నాలుగు గంటలు ఉండి తర్వాత వారి యొక్క ప్రైవేట్ క్లినిక్ లకు వెళ్లి వైద్యం చేస్తున్నారు దానివల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందక వచ్చిన రోగులను నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపించడం జరుగుతుంది. పాము కరిసిన, కుక్క కరిసిన, గర్భిణీ స్త్రీలను కూడా మందులు లేవని సరైన సదుపాయాలు లేవని నల్గొండ హైదరాబాద్ ఆసుపత్రికి పంపి ఇవ్వడం జరుగుతుంది గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల వసతులు కల్పించి డాక్టర్లను ఉంచి గర్భిణీ స్త్రీలకు ఇక్కడే డెలివరీలు చేసి కెసిఆర్ కిట్ ఇచ్చి న్యూట్రిషన్ కిట్టు వారికి ప్రభుత్వం నుంచి13000 ఆర్థిక సాయం చేసి వారి ఇంటి దగ్గరకు తీసుకెళ్లి దించి వేయడం జరిగేది గత ప్రభుత్వంలో 11 కోట్లతో ఆసుపత్రి నూతన భవనమునకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ ప్రభుత్వము వచ్చి 33 నెలలైనా ఇప్పటివరకు ఆస్పత్రి మీద ప్రజల మీద ఎమ్మెల్యే వేముల వీరేశం దృష్టి పెట్టడం లేదు ఈ మధ్యనే ఈ జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి రామన్నపేటకు వచ్చి మూడు నెలల్లో ఆసుపత్రి భవనాలను పూర్తిచేసి ఆ7 ఫోటోలను హరీష్ రావుకు పంపిస్తానని చెప్పడం జరిగింది చెప్పిన మాటలకు ఇప్పటికే ఒక నెల పూర్తయింది ఇచ్చిన మాట ప్రకారం ఇంకో రెండు నెలల్లో ఆసుపత్రి భవనాలు పూర్తిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సాయం అందించాలని మంత్రి గారిని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, కూనూరు సాయికుమార్, పులిపలుపుల వీరస్వామి, మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ ఎండి ఆమీర్, జిల్లా నాయకులు ఎస్కే చాంద్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్, నాయకులు బత్తుల వెంకన్న, బొడ్డు అలయ్య, గుండాల రాంబాబు, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, కర్రె శీను, ఎండి ఆరిఫ్, పోషబోయిన భద్రయ్య, యాదగిరి, కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

చిన్న గొల్లపల్లిలో అంగరంగ

వైభవంగా పలారం బండి ఊరేగింపు

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ఊరేగింపు. పలారం బండి ఊరేగింపును ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ .

శంషాబాద్. ఆగస్టు 4. నేషనలిస్ట్ వాయిస్.

తెలంగాణ సంప్రదాయం ప్రకారం చిన్న గొల్లపల్లిలో బోనాల ఉత్సవ అనంతరం మరుసటి రోజు జరిగే ఫలహార బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. చిన్న గొల్లపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఊరేగింపు కు స్థానిక మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై పలారం బండి ఊరేగింపును ప్రారంభించారు . బోనాల వేడుకలు ముసిన మరుసటి రోజు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలారం బండిని మేళ తాళాలతో ఊరేగింపుగా గ్రామంలోని వీధుల్లో ఊరేగించడం ఆనవాయితీగా వస్తుంది. కర్ణాటక రాష్ట్రం నుండి వచ్చిన కళాకారులు పౌరాణిక నాటకాలలోని వేషధారణలో నృత్యాలు చేస్తూ కనికట్టు చేస్తూ ప్రజలను ఆకట్టుకున్నారు. దద్దరిల్లిపోయే డీజే చప్పుడు, కళాకారుల నృత్యాలతో ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా చెన్నం అశోక్ మాట్లాడుతూ చిన్న గొల్లపల్లి గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో జీవిస్తున్నారని అదే భావనతో ప్రతి ఏటా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పలహారపు బండిని ఊరేగించడం గ్రామస్తుల సోదర భావానికి నిదర్శనం అని పేర్కొన్నారు. కులాలకు వర్గాలకు అతీతంగా గ్రామస్తులందరూ కలిసికట్టుగా బోనాలు బండి ఊరేగింపులో పాల్గొనడం ఎంతో సంతోషించదగ్గ విషయమని చెన్నం అశోక్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా అందరూ కలిసిమెలిసి సోదరుభావంతో ముందుకు సాగితే గ్రామం శాంతిభద్రతలతో విలసిల్లుతూ అభివృద్ధి పతంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. బోనాల వేడుకలను, పలహార బండి ఊరేగింపును విజయవంతం చేసిన గ్రామస్తులు అందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు,

ఎత్తిపోతల పథకాల పనులు

రెండింతల వేగంతో పూర్తి చేయాలి

భూసేకరణ చెల్లింపులు పూర్తి చేసి పనులు ప్రారంభించండి..

15 రోజుల్లో ఎత్తిపోతల పనులు ప్రారంభించాలి...

అధికారులకు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశాలు..

నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ నల్గొండ ఆగస్టు 4

రాష్ట్ర ప్రభుత్వం ఎత్తిపోతల పథకాల భూసేకరణకు సంబంధించిన పెండింగ్ నిధులను విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో కొనసాగుతున్న అన్ని ఎత్తిపోతల పథకాల పనులను రెండింతల వేగంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులు, (ఏజెన్సీలు)ను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలోని వివిధ ఎత్తిపోతల పథకాల భూసేకరణ,రైతులకు చెల్లింపులు,పనుల పురోగతి తదితర అంశాలపై ఇంజనీరింగ్ అధికారులు, ఏజెన్సీలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో భూసేకరణకు సంబంధించిన అవార్డులను వెంటనే పాస్ చేసి,రైతులకు చెల్లింపులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అలాగే సేకరించిన భూములను సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులకు వెంటనే అప్పగించాలని ఆదేశించారు.పనులు చేపట్టిన ఏజెన్సీలు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులను ప్రారంభించాలని స్పష్టం చేశారు.పెండ్లిపాకల రిజర్వాయర్‌కు సంబంధించిన ఎన్‌డీసీ యూనిట్-1 పరిధిలోని ప్రక్రియను వేగవంతం చేసి, ఈ వారంలోపు చెల్లింపులు పూర్తి చేయాలని ఆదేశించారు.భూముల స్వాధీన ప్రక్రియ పూర్తిచేసి వెంటనే ఇరిగేషన్ అధికారులకు అప్పగించాలని,15 రోజుల్లో ఏజెన్సీలు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఎత్తిపోతల పథకాల కింద సేకరించిన భూములకు సంబంధించిన అన్ని రికార్డులను భద్రంగా నిర్వహించాలని, భూసేకరణ అనంతరం భూములు ప్రభుత్వ (భూభారతి) పేరుపై నమోదయ్యాయా లేదా ఇంకా పట్టాదారుల పేర్లపైనే ఉన్నాయా అనే అంశాన్ని అధికారులు పరిశీలించాలని ఆదేశించారు.ఉదయ సముద్రం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కుడి ప్రధాన కాలువకు సంబంధించి పెగ్ మార్కింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కిష్టారాంపల్లి,అంబా భవాని ఎత్తిపోతల పథకాల భూసేకరణ పురోగతిపైనా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డీఆర్వో దశరథ్,స్పెషల్ కలెక్టర్ రమాదేవి,ఆర్డీవోలు, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

వేపకుంట్ల ప్రజలకు పరిశుభ్రమైన

నీటి సరఫరా అందిస్తున్న సర్పంచ్

ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 4

రఘునాధపాలెం మండలంవేపకుంట్ల గ్రామం గ్రామంలో గ్రామ సర్పంచ్ పొట్లపల్లి రమాదేవి రాజా గ్రామంలోని ఉన్నటువంటి వాటర్ ట్యాంకు క్లీనింగ్ చేయించి గ్రామ ప్రజలకు శుద్ధి అయినవాటర్ ను అందించిన సర్పంచి గ్రామ ప్రజలు అభినందించారు అలాగే గ్రామంలో ఉన్నటువంటి వర్షాకాల సీజనల్ వ్యాధులు రావడంతో ఎప్పటికప్పుడు గ్రామ సర్పంచి స్పందించి గ్రామంలో పరిశుభ్రతగా చేయిస్తున్నారు వీధుల చుట్టూ పరిశుభ్రత పాటిస్తూ గ్రామ ప్రజలకు తెలియజేశారు సర్పంచ్ గ్రామ ప్రజలు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు



నూతన కలెక్టరేట్ ఆర్చి ఆకర్షణీయంగా నిర్మించాలి

ప్రధాన గేటు పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దాలి..

అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి..

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 4:

నూతన కలెక్టరేట్‌లో నిర్మిస్తున్న ఆర్చి ఆకర్షణీయంగా, నాణ్యతతో, జిల్లాకు గుర్తింపుగా ఉండేలా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నూతన కలెక్టరేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్చి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్చి నుంచి ప్రధాన రహదారి వరకు ఉన్న పరిసరాలను సుందరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రధాన గేటు నిర్మాణంతో పాటు రహదారి, ల్యాండ్‌స్కేపింగ్, పచ్చదనం, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నిర్మాణ పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కలెక్టరేట్‌కు వచ్చే ప్రతి ఒక్కరిని ఆకట్టుకునే విధంగా ఆర్చి నిర్మాణం ఉండాలని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను సమన్వయంతో నిర్వహిస్తూ కలెక్టరేట్ పరిసరాలను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి స్వామి, ఆర్ అండ్ బి ఈఈ కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

థింసా నృత్యానికి గిన్నిస్ రికార్డు పై కరీంనగర్‌లో బీజేపీ ఎస్టీ మోర్చా సంబరాలు

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన భోగాపురం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ వేడుకల సందర్భంగా 13 వేల మంది గిరిజనులతో నిర్వహించిన థింసా నృత్యం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, గిరిజన, బంజారా సంస్కృతి, సంప్రదాయ నృత్యాలకు నేడు ప్రపంచ గుర్తింపు లభించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకుని బిజెపి ఎస్టి మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్ పట్టణం తెలంగాణ చౌక్లో సంబరాలు నిర్వహించారు. గిరిజన కళలకు ప్రపంచస్థాయిలో లభించిన అరుదైన గౌరవాన్ని పురస్కరించుకుని ఈ సందర్భంగా బిజెపి ఎస్టీ మోర్చా నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు.స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేసి చారిత్రాత్మక విజయాన్ని ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రమావత్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ వేదికపై వెలుగులు విరజిమ్మడం గర్వకారణమని, ఏపీ ఎన్డీఏ ప్రభుత్వ చొరవతో గిరిజన కళలకు ఈ గుర్తింపు దక్కిందని కొనియాడారు. థింసా నృత్యానికి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లభించడం మరువలేని అనుభూతిలాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ , కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్ , పెద్దపల్లి జితేందర్ మీడియా ఇన్చార్జ్ కటకం లోకేష్ సోషల్ మీడియా పార్లమెంట్ కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్ , బిజెపి కరీంనగర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి గుంజేటి శివకుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్ , ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు శ్రీకాంత్ నాయక్, , ఎస్టి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్ట రాజు, మరియు ఎస్టి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ శ్రీనివాస్ నాయక్ , బిజెపి పార్టీ ఎస్టి మోర్చా నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నైట్ వాచ్‌మెన్ ముజీబ్ కుటుంబానికి ఆర్థిక సాయం

పెబ్బేరు ఆగస్టు04 నేషనలిస్ట్ వాయిస్

పెబ్బేరు మున్సిపల్ పట్టణంలోని 11వ వార్డులో నివసిస్తున్న ముజీబ్ (నైట్ వాచ్‌మెన్) మృతి చెందడం పట్ల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముజీబ్ గత 20 సంవత్సరాలుగా ప్రభుత్వ ఆసుపత్రిలో నైట్ వాచ్‌మెన్‌గా తన సేవలను అందిస్తున్నారు.విధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి, మంగళవారం ఉదయం ప్రభుత్వ హాస్పిటల్ లోనే ఆయనకు గుండెపోటు రావడంతో తుదిశ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డి, వైద్య సిబ్బంది, అలాగే గతంలో ఇక్కడ పనిచేసిన వైద్యులు ముజీబ్ నివాసానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది, పూర్వ వైద్యులు స్వచ్ఛందంగా సేకరించిన రూ. 36,000/-వేల రూపాయలు (నగదు) ఆర్థిక సాయాన్ని ముజీబ్ కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ... "ముజీబ్ ఆసుపత్రికి అందించిన సేవలు మరువలేనివి. ఆయనది చాలా పేద కుటుంబం. నిరుపేద కుటుంబంలో సంపాదించే వ్యక్తి చనిపోవడం తీరని లోటు. ప్రభుత్వం కూడా స్పందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలి" అని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాకేష్ రెడ్డితో పాటు ఆసుపత్రి వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

జిల్లాలో డిజిటల్ తెలంగాణ లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన,

అవినీతిరహిత సేవలందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం,

ప్రభుత్వ సేవలను పూర్తిగా డిజిటల్ విధానంలోకి

తీసుకురావడంలో అధికారులు,

మీ సేవ నిర్వాహకులు కీలకంగా వ్యవహరించాలి,

అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య

నాగర్ కర్నూల్ ఆగస్టు 4, నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డిజిటల్ తెలంగాణ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పరిపాలనలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, ఈ మార్పులను జిల్లా ప్రజలకు పూర్తిస్థాయిలో చేరవేయడంలో ప్రతి ప్రభుత్వ శాఖ, ప్రతి అధికారి, ప్రతి మీ సేవ కేంద్రం సమిష్టిగా కృషి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య సూచించారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రభుత్వ సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రజలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో సదరం పోర్టల్, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (చీఫ్‌ఈడీ), లేబర్ కార్డు, ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్‌తో పాటు వివిధ మీ సేవ సేవల అమలు విధానంపై జిల్లాలోని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లకు ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య శిక్షణను ప్రారంభించి అధికారులకు, మీ సేవ నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య మాట్లాడుతూ...., ప్రజలకు ప్రభుత్వం అందించే ప్రతి సేవ సులభంగా, వేగంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం సమగ్ర డిజిటల్ వ్యవస్థను రూపొందించిందన్నారు. గతంలో చిన్నచిన్న ధ్రువీకరణ పత్రాలు, సంక్షేమ పథకాల దరఖాస్తుల కోసం ప్రజలు పలుమార్లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, భౌతిక పత్రాలు సమర్పించాల్సి వచ్చేదని, దీనివల్ల సమయం, ధనం, శ్రమ వృథా కావడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని చెప్పారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపించేందుకే ప్రభుత్వం డిజిటల్ సేవలను మరింత విస్తృతంగా అమలు చేస్తోందని వివరించారు.ఇకపై సదరం పోర్టల్, నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (చీఫ్‌ఈడీ), లేబర్ కార్డు, ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్, కుల, ఆదాయ, నివాస, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాలు, జననమరణ ధ్రువీకరణ పత్రాలు, వ్యవసాయ మార్కెట్ విలువ ధ్రువీకరణ పత్రాలు తదితర అనేక ప్రభుత్వ సేవలు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు సమర్పించిన వెంటనే సంబంధిత అధికారుల లాగిన్‌కు ఆ దరఖాస్తులు చేరే విధంగా ప్రభుత్వం అత్యాధునిక వ్యవస్థను రూపొందించిందన్నారు. గ్రామ పాలనాధికారులు (వీఆర్‌ఓలు), రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్‌ఐలు), తహసీల్దార్లు, ఇతర సంబంధిత అధికారులు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన మీ సేవ మొబైల్ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలోనే దరఖాస్తులను పరిశీలించి, అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఫైళ్లను అనవసరంగా పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి దరఖాస్తును వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజలను చిన్నచిన్న పనుల కోసం కార్యాలయాలకు పదేపదే రప్పించడం, భౌతిక పత్రాలు కోరడం, అనవసరంగా ఆలస్యం చేయడం వంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజలకు సేవ చేయాలనే బాధ్యతతో పనిచేయాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించకుండా సేవాభావంతో స్పందించాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో విశ్వాసం పెరగాలంటే అధికారులు సమయపాలనతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త డిజిటల్ విధానంలో దరఖాస్తు నమోదు చేసిన వెంటనే దరఖాస్తుదారుడి మొబైల్ నంబర్‌కు అప్లికేషన్ నంబర్, సేవ పేరు, చెల్లించిన రుసుము వివరాలతో కూడిన డిజిటల్ రసీదు ఎస్ఎంఎస్ రూపంలో అందుతుందని తెలిపారు. ఆ సందేశంలోని లింక్ ద్వారా దరఖాస్తు స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని, రసీదును డౌన్‌లోడ్ చేసుకోవడం, ప్రింట్ తీసుకోవడం కూడా సులభమని చెప్పారు. దీంతో కాగితపు రసీదులు పోగొట్టుకోవడం, మళ్లీ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం వంటి సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని,డిజిటల్ తెలంగాణ కార్యక్రమం కేవలం సాంకేతిక మార్పు మాత్రమే కాదని, ప్రజలకు మరింత సమర్థవంతమైన, అవినీతిరహిత, పారదర్శకమైన పాలన అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సమగ్ర పరిపాలనా సంస్కరణ అని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సేవలను ప్రజల గడప వద్దకే తీసుకెళ్లడం, ప్రతి అర్హుడికి సమయానికి సేవలు అందించడం, ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ ద్వారా పారదర్శకంగా పరిష్కరించడం ప్రభుత్వ సంకల్పమని అన్నారు.ఈడిఎం నరేష్ మాట్లాడుతూ...జిల్లాలోని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు ప్రజలకు సరైన మార్గనిర్దేశం చేయాలని, దరఖాస్తుల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే గ్రామ పాలనాధికారులు, రెవెన్యూ అధికారులు, అన్ని శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేసి డిజిటల్ సేవలను గ్రామీణ స్థాయి వరకు సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు.జిల్లాలో డిజిటల్ తెలంగాణ లక్ష్యాలను విజయవంతంగా అమలు చేయడంలో ప్రతి శాఖ, ప్రతి అధికారి, ప్రతి మీ సేవ నిర్వాహకుడు కీలక భాగస్వామి అని, ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనకు అందరూ అంకితభావంతో పనిచేయాలని వివిధ అంశాలపై శిక్షణ తరగతులను ఆయన నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డీపీఎం శ్రీనివాసులు, లేబర్ ఆఫీసర్ రాజ్‌కుమార్, మీ సేవ సూపరింటెండెంట్ శోభ, జిల్లా మేనేజర్ నరేష్ తో పాటు పాటు జిల్లాలోని అన్ని మీ సేవ కేంద్రాల నిర్వాహకులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

నేషనలిస్ట్ వాయిస్ రుద్రంగి

గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం తీసుకురావాలని జిల్లా ఎస్పీ అధికారులకు సూచించారు మంగళవారం రోజున రుద్రంగి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్‌లోని వివిధ రికార్డులు, కేసుల నిర్వహణ, స్టేషన్ పరిసరాలు, విధుల నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా సేవలు అందించాలని, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గ్రామాల్లో రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని,అలాగే రౌడీషీటర్లు, గంజాయి, పేకాట, ఇసుక బియ్యం అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించాను. గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలకు,యువతకి గంజాయి వలన కలుగు అనర్థాలపై,సైబర్ నేరాలపై , రోడ్డు ప్రమాదలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు, సి.ఐ రవీందర్, ఎస్.ఐ మోతిరామ్ సిబ్బంది ఉన్నారు....

బూర్గంపాడు గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించిన డీఈవో వాసంతి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 04.

బూర్గంపాడు మంగళవారం నాడు డీఈవో శ్రీమతి వాసంతి బూర్గంపాడు లోని గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా క్లాసులలో క్లాస్ రూమ్ టీచింగ్ ను పరిశీలించారు. పిల్లలు నోటు పుస్తకాలు పరిశీలించారు మరియు వారిలో అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. డిజిటల్ తరగతి గదులను కూడా పరిశీలించారు. పాఠ శాలలోని వసతులను మరియు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిం చారు. మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు శాతాన్ని పెంచాలని, బోధన అభ్యసన పద్ధతులను ఇంకా మెరుగుపరిచి, అభ్యసన సామర్థ్యాలు సాధించాలని, తద్వారా పాఠశాలలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. అనంతరము పాఠశాలలో పిల్లల ఆటలను మరియు స్పోర్ట్స్ రూమును పరిశీలించారు ప్రతిరోజు హెల్త్ ఎడ్యుకేషన్ క్లాసులు ప్రతిరోజు తీసుకోవాలని పిడి కి సూచించారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు మండలాల వారీగా నిధులు కేటాయించాలి

ఏపీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సోందె మల్లు దొర డిమాండ్....?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాబ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 04.

భద్రాచలం మంగళవారం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి (పీ.ఓ.) ఆధ్వర్యంలో ఆదివాసి సంఘాలతో నిర్వహించిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ (ఏపీఎస్పీ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సోందె మల్లుదొర పాల్గొని పలు కీలక సూచనలు చేశారు.ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఐటిడిఏ పరిధిలోని అన్ని ఆదివాసి మండలాల్లో ఘనంగా నిర్వహించేందుకు మండలాల వారీగా ప్రత్యేక నిధులు కేటాయించాలని ఆయన కోరారు. అలాగే ప్రతి ఆదివాసి గ్రామంలో అధికారికంగా ఈ వేడుకలను నిర్వహించేలా ఐటిడిఏ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆదివాసుల గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా డోలు, సన్నాయి మోతలు, రేలా పాటలు, సంప్రదాయ నృత్యాలతో గ్రామస్థాయి నుంచి ప్రారంభమై భద్రాచలం ఐటిడిఏ కేంద్రం వరకు ఆదివాసుల ఐక్యతను చాటే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఆగస్టు 9న జరిగే సభల్లో ఆదివాసుల గట్టుగోత్రాల ప్రాధాన్యం, కోయ భాష మరియు ఇతర ఆదివాసి భాషలకు ప్రాధాన్యత కల్పిస్తూ వక్తలు తమ ప్రసంగాల్లో స్థానిక భాషలను ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని కేవలం సమావేశంగా కాకుండా, ఆదివాసుల ఆత్మగౌరవం, చరిత్ర, సంస్కృతి, హక్కులను గుర్తు చేసుకునే మహోత్సవంగా ప్రతి ఆదివాసి భావించేలా అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.అదేవిధంగా ఆదివాసుల కోసం అమలులో ఉన్న చట్టాలు, హక్కులు, ప్రభుత్వ జీవోలు గురించి ప్రజలకు అధికారులు స్పష్టంగా వివరించి అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎస్పీ నాయకులు, వివిధ ఆదివాసి సంఘాల ప్రతినిధులు మరియు ఐటిడిఏ అధికారులు పాల్గొన్నారు.

చింతగుట్ట కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

శంకరపట్నం, ఆగష్టు 04 (నేషనలిస్ట్ వాయిస్) :

మండలంలోని చింతగుట్ట గ్రామ కాంగ్రెస్ పార్టీ శాఖ నూతన కమిటీని మంగళవారం పార్టీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. గ్రామ శాఖ అధ్యక్షుడిగా కంకణాల రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా చిల్లరాజు, ప్రధాన కార్యదర్శిగా బంటు రాజయ్యలను ఎన్నుకున్నారు. అలాగే పార్టీ అనుబంధ విభాగాల బాధ్యతలను కూడా నాయకులు ప్రకటించారు. ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఆడెపు నారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడిగా వీరగోని సంపత్, మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా ఎండీ రషీద్‌లను నియమించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి దేశభక్తిని చాటి చెప్పండి

'హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం లను సక్సెస్ చేయండి...

బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి..

కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్

ఆగస్టు 15న జరగబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం, 'తిరంగా యాత్ర' లను సక్సెస్ చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని పార్లమెంటు కార్యాలయంలో హర్ ఘర్ తిరంగా ప్రోగ్రాం కు సంబంధించి మండల అధ్యక్షులతో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తిరంగా యాత్ర నిర్వహణ కోసం బిజెపి శ్రేణులు సమాయత్తం కావాలని, దేశభక్తిని చాటేలా ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు నియోజకవర్గాల్లో తిరంగా యాత్రలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 13 నుంచి 15 వరకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమాన్ని విజయవంతం చేపట్టి, ప్రజలు విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు. అలాగే ఆగస్టు 12 నుంచి 14 వరకు మహాపురుషుల, స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలు శుద్ధి చేసి , స్మారక చిహ్నాల చుట్టూ ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు అన్ని మండలాల్లో తిరంగా ర్యాలీలు నిర్వహించాలన్నారు. ఆగస్టు 14న దేశ విభజన నాటి దారుణాలను గుర్తుచేసుకుంటూ ఎగ్జిబిషన్లు, హాల్ మీటింగ్లు ఏర్పాటు ఏర్పాటు చేయాలని తెలిపారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఆగస్టు 10 నుండి ఈ కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయని తెలిపారు. మండల నియోజకవర్గ స్థాయిల్లో తిరంగా యాత్రలు, బైక్ ర్యాలీలు నిర్వహించి , దేశ సరిహద్దులను

కాపాడిన అమరవీరుల కుటుంబాలను, ఫ్రీడమ్ ఫైటర్స్ ను బీజేపీ నాయకులు స్వయంగా కలిసి గౌరవించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు . ముఖ్యంగా బీజేపీ జాతీయ నాయకత్వం ఈ ప్రచారాన్ని కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా, ప్రతి పౌరుడిని మానసికంగా దేశంతో అనుసంధానించే సామాజిక ఉద్యమంగా మార్చాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను ప్రతి ఏటా నిర్వహిస్తుందని గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుగోండనాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, తిరంగా అభియాన్ ప్రోగ్రాం కన్వీనర్ సాయిని మల్లేశం, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ , బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెడ్ల ప్రవీణ్ రెడ్డి , ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రాజు అడిచెర్ల మోర్చాల అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ , సంఘ నరేష్ , ఆకుల రాజేందర్ జోన్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మోతె గంగారెడ్డి మండల అధ్యక్షులు, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి జిల్లాలో ప్రతి ఎకరాకు సీతారామ జలాలు అందించాలి

ధరల పెరుగుదల, కార్మిక చట్టాలపై దాడిని ప్రతిఘటిద్దాం

పెండింగులో ఉన్న పోడు భూములకు పట్టాలిచ్చి ఆదుకోవాలి

బద్లావ్ జరూలీ హై' నినాదంతో దేశవ్యాపిత నిరసనలు

ఆగష్టు 6 నుంచి 'ప్రజాచైతన్య యాత్రలు'

మీడియా సమావేశంసీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 04.

కొత్తగూడెం సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని ప్రతీ ఎకరానికి సాగునీరు అందించి జిల్లా రైతాంగాన్ని ఆదుకోవాలని, ప్రాజెక్టుల నిర్మాణంలో భూములు కొల్పిన నిర్వాసితులకు న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని తాటిపల్లి రిసిడెన్సీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 7,80,000 ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం కేవలం 2,40,000 ఎకరాలకే నీరు అందే పరిస్థితి ఉందన్నారు. సుమారు 100 కిలోమీటర్లకు పైగా గ్రావిటీ కాలువలు తవ్వి స్థానిక ప్రజలను నిర్వాసితులను చేసినప్పటికీ పూర్తి స్థాయిలో జిల్లా రైతాంగానికి సాగునీరు అందించకపోవడం దుర్మార్గమైదన్నారు. ఆయకట్టు పరిధిని పెంచి ఇల్లందు, పినపాక, అశ్వారావుపేట, కొత్తగూడెం, భద్రాచలం నియోజకవర్గాల్లోని చెరువులను నింపి సాగునీరు అందించాలని కోరారు. నిత్యావసరాలు, పెట్రో ఉత్పత్తుల ధరలను నియంత్రించాలని, పంటలకు కనీస మద్దతు ధరను చట్టబద్ధం చేయాలన్నారు. కేంద్రం మార్చిన 44 కార్మిక చట్టాలను రద్దు చేయాలని, విద్య, ఉపాధి హక్కులను రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులుగా చేర్చాలని స్పష్టం చేశారు. మతోన్మాద శక్తుల నుంచి దేశ ఐక్యతను, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లాలో మిగిలిన 73,000 ఎకరాల పోడు భూములకు వెంటనే పట్టాలు పంపిణీ చేయాలని, కేటీపీఎస్ సమీపంలో కొత్త ప్లాంటును ఏర్పాటు చేయాలని డిమాండ్

చేశారు. భద్రాచలానికి ఆనుకుని ఉన్న 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలో కలపాలని, విద్యా, వైద్య రంగాలను పేదలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుండి 14 వరకు "ప్రజా చైతన్య యాత్రలు" అందులో భాగంగా జాతీయ, జిల్లా స్థాయి సమస్యలపై భద్రాద్రి జిల్లాలో ఏడూళ్ల బయ్యారం నుంచి అశ్వారావుపేట వరకు అన్ని మండలాలను, గ్రామాలను కలుపుతూ యాత్రలు చేపడుతున్నామని తెలిపారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో లక్షలాది మందితో "దేశంలో మార్పు కోసం" భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. యాత్రలకు అన్నివర్గాల ప్రజలు సంఘీభావం తెలపాలని కోరారు. విలేకర్ల సమేషంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు, చంద్రగిరి శ్రీనివాసరావు, వి పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, గనగళ్ళ వీరాస్వామి, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం మండలం అముదాలపల్లిలో కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక

శంకరపట్నం, ఆగష్టు 04 (నేషనలిస్ట్ వాయిస్) :

శంకరపట్నం మండలం అముదాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సమావేశంలో సర్వసభ్య అభిప్రాయంతో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా దొంగల తిరుపతి, ఉపాధ్యక్షుడిగా పూదరి రవి, కార్యదర్శిగా కేసిరెడ్డి కొండల్ రెడ్డి, కోశాధికారిగా గొట్టే రామకృష్ణ, కార్యవర్గ సభ్యుడిగా గడ్డం రమేశ్ ఎన్నికయ్యారు.ఎన్నికైన అనంతరం నూతన కమిటీ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు, శాలువాలతో ఘన స్వాగతం పలికారు. కార్యకర్తలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ "నూతన కమిటీ యువ నాయకత్వంతో గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి కార్యకర్తను కలుపుకుని ముందుకు సాగాలని" సూచించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.నూతన అధ్యక్షుడు దొంగల తిరుపతి మాట్లాడుతూ "పార్టీ అధిష్టానం పెట్టిన బాధ్యతను నిలబెడతానని, గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల కోసం అవిరళంగా పనిచేస్తానని" తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యవర్తిత్వంతో కేసులకు సామరస్య పరిష్కారం..

మిడియేషన్ ఫర్ ది నేషన్ 3.0 లో భాగంగా పిసపాడులో అవగాహన కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 04.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ (ఏ .పి . స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ), మెడియేషన్ ఫర్ ది నేషనల్ అమరావతి వారి ఆదేశాల మేరకు, మిడియేషన్ ఫర్ ది నేషన్లివారం రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా మండల న్యాయసేవా కమిటీ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి వి. విజయకుమార్ రెడ్డి సూచనలతో మంగళవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం పిసపాడు గ్రామంలో మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు మధ్యవర్తిత్వం (మెడియేషన్) ప్రాముఖ్యతను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం పారా లీగల్ వాలంటీర్ అట్లూరి జ్యోతి మాట్లాడుతూ, సివిల్ తగాదాలు, బ్యాంకు రుణాలకు సంబంధించిన కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రెవెన్యూ వివాదాలు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితర అంశాలను మధ్యవర్తిత్వం ద్వారా పరస్పర అంగీకారంతో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. సత్తెనపల్లి కోర్టు పరిధిలోని కక్షిదారులు కోర్టు పనివేళల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కోర్టు సిబ్బందిని సంప్రదించి, మధ్యవర్తిత్వ సేవలను వినియోగించుకుని తమ వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ షైక్ సుభాని పాల్గొని మధ్యవర్తిత్వ విధానం, ఉచిత న్యాయ సేవలు, న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న వివిధ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు

భూ - రీ సర్వే పారదర్శకంగా సాగుతోంది

90 సంవత్సరాల తర్వాత భారీ స్థాయిలో భూముల రీ - సర్వే.

- ప్రతి అంగుళం భూమికి ఖచ్చితమైన రికార్డులే లక్ష్యం.. - జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.

నేషనలిస్ట్ వాయిస్ చండూరు/ మర్రిగూడెం మండలం ఆగస్టు 4

నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని బట్లపల్లి గ్రామంలో జరుగుతున్న భూ రీ-సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మంగళవారం పరిశీలించారు.గ్రామ శివారు భూములు,గ్రామ కంఠం భూములు,ప్రభుత్వ భూములు,రైతుల పట్టా భూములు,వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల సర్వే పురోగతిని పరిశీలించారు.అత్యాధునిక శాటిలైట్ రోవర్ సాంకేతికతతో గ్రామంలోని ప్రతి భూమిని అత్యంత పారదర్శకంగా, కచ్చితత్వంతో రీ-సర్వే చేస్తున్నామని కలెక్టర్ రైతులతో తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూమికి ప్రత్యేకమైన ల్యాండ్ పార్సెల్ నంబర్ (ఎల్ పి ఎన్) కేటాయించనున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో దాదాపు 90 సంవత్సరాల తర్వాత ఇంత భారీ స్థాయిలో భూముల రీ-సర్వే చేపడుతున్నామని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.గ్రామంలోని రైతులందరూ ఈ సర్వేను ఒక పండుగలా భావించి ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రైతులు తమ భూములకు సంబంధించిన సరైన పత్రాలు,ఆధారాలతో సర్వే బృందానికి పూర్తి సహకారం అందించాలని సూచించారు.ప్రతి రైతు స్వయంగా సర్వే సమయంలో పాల్గొంటే భూ వివాదాలు,సరిహద్దు సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా 86, 87సర్వే నంబర్ల పరిధిలోని రైతుల పట్టా భూములకు సంబంధించిన సమస్యలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి,అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,ల్యాండ్ సర్వే ఏడి దేవరాజ్,చండూర్ ఆర్డీవో శ్రీదేవి,తహసీల్దార్ శ్రీనివాస్,మండల సర్వేయర్ స్వప్న,ఉప సర్పంచ్ వెంకటేష్ ,సంబంధిత అధికారులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వనపర్తిపెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలి

- ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి.

- రోడ్డుపై బీఆర్ఎస్ నాయకుల ధర్నా.

- పోలీసుల తోక్కంతో కనిపించని బీఆర్ఎస్ నాయకులు.

పెబ్బేరు ఆగస్టు04 నేషనలిస్ట్ వాయిస్

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని వనపర్తిపెబ్బేరు ప్రధాన రహదారి విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని, రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రోడ్డు విస్తరణ, బాధితులకు పునరావాసం వంటి అంశాలపై ఎన్నోసార్లు మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా, కమిషనర్లు మారుతున్నా సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ధర్నా ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే పోలీసులు అక్కడికి చేరుకుని, ఎలాంటి అనుమతి లేకుండా రోడ్డుపై నిరసన చేపట్టడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఇటువంటి నిరసనలకు ముందుగా అనుమతి తీసుకోవాలని ఎస్ఐ వెంకటేష్ గౌడ్ సూచించారు.అనంతరం మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణ శ్రీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, మాజీ కౌన్సిలర్ ఎల్లారెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ మన్యంతో పాటు మరికొందరు నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించారు. నిరసనలో పాల్గొన్న నాయకులు మున్సిపల్ కమిషనర్ సంఘటనా స్థలానికి వచ్చి స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసినప్పటికీ, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని పేర్కొన్నారు.ధర్నా ప్రారంభంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు కనిపించినప్పటికీ, పోలీసులు రావడంతో చాలామంది అక్కడి నుంచి వెళ్లిపోవడం స్థానికుల మధ్య చర్చనీయాంశమైంది. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నప్పుడు నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసి, ఇళ్లు కోల్పోయిన బాధితులకు తగిన పునరావాసం కల్పించాలని వారు కోరారు.

గౌడన్నా చైతన్య బస్సు యాత్ర గోడ ప్రతులను ఆవిష్కరించిన కల్లుగీత కార్మిక నేతలు

- ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మంచిర్యాల జిల్లా ప్రతినిధి 4 ఆగస్టు (నేషనలిస్ట్ వాయిస్)

ఈనెల 14న జన్నారం మండల కేంద్రంలో నిర్వహించే గౌడన్నల చైతన్య యాత్ర వాల్ పోస్టర్ కల్లుగీత కార్మిక సంఘం ము మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లచ్చు గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ పెట్టుబడుదారు విధానం, కార్పొరేషన్ శక్తుల విస్తరణ కారణంగా నేడు గ్రామీణ ప్రాంతాల్లో అనేక సాంప్రదాయ వృత్తుల తో పాటు, గౌడ వృత్తి కూడా సంక్షేభంలో పడబోతుందన్నారు.వృత్తిపట్ల సామాజిక గౌరవం తగ్గడం, ప్రమాదాల బారిన పడి నష్టపోవడం,, అమ్మకాలపై ఉన్న కాంక్షల కారణంగా గీత కార్మికుల సంఖ్య రోజురోజుకు క్షీణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ప్రకృతి సిద్ధంగా పెరిగిన తాటి చెట్లు దాదాపు ఒక కోటి వరకు ఉన్నాయని,ఈ పర్యావరణాన్ని రక్షించడమే కాకుండా లక్షలాదిమంది గీత కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్నాయన్నారు.ప్రధానంగా ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,తాటి, ఈత చెట్లకు నెంబర్లు వేసి రక్షించాలనీ.పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియో చెల్లించాలని కోరారు.వృత్తి చేసే గీతా కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని పలు డిమాండ్లతో కూడిన గౌడన్నా చైతన్య బస్సు యాత్ర ఆగస్టు 02 మహబూబాబాద్ లో ప్రారంభమై ఆగస్టు 14 మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి చేరుకుంటుందని, ఈ యాత్ర విజయవంతం కోసం గౌడన్నలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోగౌడ సంఘం నేతలు భాస్కర్ గౌడ్, బాలసాని శ్రీనివాస గౌడ్, రమేష్ గౌడ్, సంటో గౌడ్, నర్స గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు పీకే ఓ సి..2 బొగ్గు బ్లాక్ ను సింగరేణికి కేటాయింపుల్లో భాగంగా హర్షం వ్యక్తం చేస్తూ

- దేశ ప్రధాని మంత్రి కిషన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నిర్వహించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఆగస్టు 04.

మణుగూరు ఏరియాలో బొగ్గు గని వేలం పాటలో సింగరేణి వర్సెస్ జెన్కో పోటీ పడగా ఈ క్రమంలో ఆ బొగ్గు బ్లాకులు సింగరేణికే దక్కడంతో హర్షం వ్యక్తం మణుగూరు పట్టణ ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ వద్ద దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి, మంత్రి కిషన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించిన బిజెపి జిల్లా అధ్యక్షులు బైరెడ్డి, ప్రభాకర్ రెడ్డి ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656